
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
A/c No. 136112010000101, IFSC No. UBINO813613
Bank:Union Bank of India, Kanipakam
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 48 | ది.26-4-2024 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.3/-


## ఏపీలో ముగిసిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ

**అమరావతి,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** ఏపీలో సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ మధ్యాహ్నం 3 గంటలతో పూర్తయింది. 25 లోక్‌సభ స్థానాలకు 731 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. మొత్తం 175 అసెంబ్లీ సీట్లలో 4,210 మంది అభ్యర్థులు నామినేషన్ వేశారు. శుక్రవారం నామినేషన్ల పరిశీలన జరగనుంది. నామినేషన్ ఉపసంహరణకు ఈ నెల 29 వరకు గడువు ఉంది. మే 13న పోలింగ్ జరగనుంది.

# పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థిగా జగన్ నామినేషన్



**పులివెందుల,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** పులివెందుల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈరోజు ఉదయం ఆర్వో కార్యాలయానికి చేరుకున్న జగన్.. రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. అంతకుముందు గన్నవరం నుంచి కడప విమానాశ్రయానికి చేరుకున్న జగన్‌కు ఎంపీ అవినాష్ రెడ్డి, స్థానిక వైసీపీ నేతలు స్వాగతం పలికారు. అక్కడి నుంచి పులివెందులకు చేరుకున్న సీఎం.. సీఎస్ఐ గ్రౌండ్‌లో సభకు హాజరయ్యారు. అక్కడ బహిరంగలో ప్రసంగం అనంతరం ఆర్వో ఆఫీసుకు బయలుదేరిన జగన్.. పులివెందుల అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. సీఎం నామినేషన్‌కు భారీగా ప్రజలు తరలివచ్చారు.

# రాష్ట్రంలో రూ.165.91 కోట్ల విలువకు పైబడి నగదు,లిక్కర్, డ్రగ్స్ స్వాధీనం

- గత 24 గంటల్లోనే రూ.8.65 కోట్ల విలువైన అక్రమ రవాణా ఆస్తులు స్వాధీనం
- అత్యధికంగా అనంతపూర్ పి.సి.లో, అత్యల్పంగా నర్సాపురం పి.సి.లో స్వాధీనం
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనా



**అమరావతి,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** ఎన్నికల షెడ్యూలు ప్రకటించినప్పటి నుండి నేటి వరకూ రాష్ట్రవ్యాప్తంగా రూ. 165.91 కోట్ల విలువకు పైబడి నగదు, లిక్కర్, డ్రగ్స్, ప్రెషస్ మెటల్స్, ఫ్రీ బీస్, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. రాష్ట్రంలో వచ్చేనెల 13 న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను ప్రలోభపర్చే నగదు, లిక్కర్, డ్రగ్స్, ప్రెషస్ మెటల్స్, ఇతర వస్తువుల అక్రమ రవాణాపై పటిష్టమైన నిఘాను ఉంచడం జరిగిందన్నారు. అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులతో పాటు రాష్ట్రంలోని పలు చెక్ పోస్టుల ద్వారా, పోలీస్, ఎక్సైజ్, ఇన్కమ్ ట్యాక్సు, ఫారెస్టు, ఇడి, ఎన్సీబి, ఆర్పిఎఫ్, కస్టమ్స్ తదితర 20 ఎన్ఫోర్సుమెంట్ ఏజన్సీలకు పైబడి ఓటర్లను ప్రభావితం చేసే వస్తువుల అక్రమ రవాణాపై నిరంతరం నిఘా కాస్తున్నట్లు ఆయన తెలిపారు. ఫలితంగా ఎన్నికల షెడ్యూలు ప్రకటించినప్పటి నుండి నేటి వరకూ రాష్ట్రవ్యాప్తంగా రూ. 165.91 కోట్ల విలువకు పైబడి నగదు, లిక్కర్, డ్రగ్స్, ప్రెషస్ మెటల్స్, ఫ్రీ బీస్, ఇతర వస్తువులను స్వాదీనం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఇందులో కేవలం గత 24 గంటల్లోనే రూ.8.65 కోట్ల విలువైన అక్రమ రవాణా ఆస్తులను స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు. నేటి వరకూ స్వాదీనం చేసుకున్న మొత్తం రూ. 165.91 కోట్లలో అత్యధిక మెంత్తం రూ.30.66 కోట్లు అనంతపూర్ పార్లమెంటరీ నియోజక వర్గంలోనూ అత్యల్పంగా రూ.1.15 కోట్లు నర్సాపురం పార్లమెంటరీ నియోజక వర్గంలోను స్వాదీనం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. నేటి వరకూ స్వాదీనం చేసుకున్న మొత్తం సొమ్ములో రూ.36.89 కోట్లు నగదు, రూ.20.32 కోట్ల విలువైన 6,62,402.65 లీటర్ల లిక్కరు, రూ.2.78 కోట్ల విలువైన 52,28,218.94 గ్రాముల డ్రగ్స్, రూ.91.26 కోట్ల విలువైన 14,73,734.46 గ్రాముల ప్రెషస్ మెటల్, రూ.2.90 కోట్ల విలువైన 4,88,557 ఫ్రీ బీస్ (ఉచితాలు) మరియు రూ.11.74 కోట్ల విలువైన 11,27,451.07 ఇతర వస్తువులను స్వాదీనం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.

**పార్లమెంటరీ నియోజక వర్గాల వారీగా స్వాదీనం చేసుకున్న ఆస్తుల విలువ..** అత్యధిక మొత్తం రూ.30.66 కోట్లు అనంతపురం పి.సి.లోను మరియు అత్యల్పంగా రూ.1.15 కోట్ల విలువైన అక్రమ ఆస్తులను నర్సాపురం పి.సి.లోను స్వాదీనం చేసుకోవడం జరిగింది. పార్లమెంటరీ నియోజక వర్గాల వారీగా అత్యధికం నుండి అల్యల్పంగా స్వాదీనం చేసుకున్న పార్లమెంటరీ నియోజక వర్గాలు ఈ విధంగా ఉన్నాయి. అనంతపురంలో రూ.30.66 కోట్లు, తిరుపతి (ఎస్సీ) లో రూ.19.37 కోట్లు, కాకినాడలో రూ.18.18 కోట్లు, ఏలూరులో రూ.13.77 కోట్లు, విశాఖపట్నంలో రూ.12.50 కోట్లు, రాజంపేటలో రూ.6.96 కోట్లు, విజయవాడలో రూ.6.75 కోట్లు, నంద్యాలలో రూ.5.63 కోట్లు, కడపలో రూ.5.62 కోట్లు, నర్సరావుపేటలో రూ.4.61 కోట్లు, విజయనగరంలో రూ.4.18 కోట్లు, బాపట్ల (ఎస్సీ)లో రూ.3.99 కోట్లు, అనకాపల్లి లో రూ.3.72 కోట్లు, రాజమండ్రిలో రూ.3.62 కోట్లు, శ్రీకాకుళంలో రూ.3.61 కోట్లు, అరకు (ఎస్టీ)లో రూ.3.37 కోట్లు, నెల్లూరులో రూ.3.00 కోట్లు, మచిలీపట్నంలో రూ.2.87 కోట్లు, గుంటూరులో రూ.2.75 కోట్లు, కర్నూలులో రూ.2.45 కోట్లు, చిత్తూరు (ఎస్సీ)లో రూ.1.94 కోట్లు, ఒంగోలులో రూ.1.93 కోట్లు, హిందూపూర్ లో రూ.1.63 కోట్లు, అమలాపురం (ఎస్సీ) లో రూ.1.52 మరియు నర్సాపురం పి.సి.లో రూ.1.15 కోట్ల విలువైన అక్రమ ఆస్తులను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

# రాయలసీమలో వైసీపీని నేలకూల్చండి

- జగన్ ను ఓటు ఆయుధంతో అధ: పాతాళానికి తొక్కేయండి
- నిర్భయంగా ఓటేయండి.. మీ వెనుక నేనుంటాను
- పెద్దిరెడ్డి ఈ ప్రాంతాన్ని సామంతరాజులా రౌడీయిజంతో పాలిస్తున్నాడు
- సంపద అంతా పెద్దిరెడ్డి కుటుంబం దగ్గరే ఉంది
- పెద్దిరెడ్డి ప్రాంతంలోకి ఎవరూ వెళ్లినా, ప్రశ్నించినా ప్రాణాలు తీస్తున్నారు
- కూటమి ప్రభుత్వంలో శాంతి భద్రతలకు తగిన ప్రాధాన్యం
- కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ' ప్రసాద్ ' స్కీం ద్వారా ఆధ్యాత్మిక ప్రాంతాల అభివృద్ధి
- రాజంపేట ప్రజాగళం సభలో ప్రసంగించిన పవన్ కళ్యాణ్



**రాజంపేట,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** రాయలసీమలోని ఓ ప్రాంతంలో ప్రజలంతా ఉపాధి కోసం బయట ప్రాంతాలకు, గల్ఫ్ దేశాలకు వలసలు వెళ్తుంటే, ఇక్కడి డబ్బంతా ముగ్గురు దగ్గరే ఉండి పోయింది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, పెద్దిరెడ్డి తమ్ముడు వద్దనే అది ఉండిపోయింది. వాళ్లు ఈ ప్రాంతాన్ని సామంతుల్లా పాలిస్తూ దోపిడీలకు, దౌర్జన్యాలకు, రౌడీయిజానికి కేరాఫ్ చేశారు. వీళ్లను ఎవరూ ఏమీ అనకూడదు. కనీసం ఈ ప్రాంతంలోకి వచ్చినా దాడులు చేయిస్తార'ని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు. స్థానికంగా ఉండే డ్యాంలు కొట్టుకుపోతుంటే, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్ రెడ్డిలు లిక్కర్ మాఫియా నడిపిస్తున్నారు. రౌడీయిజం పెంచి పోషిస్తున్నారు. సామాన్యులు వీళ్లను ప్రశ్నిస్తే కొట్టడాలు, చంపడాలు వరకు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం రాజంపేటలో నిర్వహించిన ప్రజాగళం సభలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు , మాజీ ముఖ్యమంత్రి, రాజంపేట బీజేపీ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్.బాల సుబ్రహ్మణ్యం తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ “2022 నవంబరులో స్థానికంగా పడిన భారీ వర్షాలకు అన్నమయ్య డ్యాం నిండిపోతోందని ముందుగానే తెలిసినా, పై నుంచి హెచ్చరికలు ఉన్నా డ్యాంలోని నీరు కిందకు వదల్లేదు. దీనికి ప్రధాన కారణం వైసీపీ నాయకుల ఇసుక దోపిడీ. ఇసుకను వాహనాల్లో ఎత్తిపోసుకోవడానికి డ్యాం నుంచి సకాలంలో గేట్లు తెరవలేదు. ఫలితంగా 39 మంది ప్రాణాలు పోయాయి. 9 గ్రామాలు నీటిలో మునిగిపోయాయి. 3 వేల మూగజీవాలు మృత్యువాత పడ్డాయి. వందలాది ఎకరాలు నాశనం అయ్యాయి. డ్యాం తెగిపడే విషయం అర్థమై డ్యాం లష్కర్ రామయ్య తాను చేయాల్సిన సాయం చేసి, అందరికీ ఫోన్లు చేసి చెప్పడంతో ఎన్నో ప్రాణాలను ఆయన కాపాడగలిగారు. అలాంటి గొప్ప పని చేసిన రామయ్య ని జనసేన పార్టీ తరపున తగిన సాయం చేసి, గౌరవించుకున్నాం. అయితే నాయకుల ఇసుక దోపిడీని మాత్రం మరిచిపోలేం. అంతమందిని పొట్టపెట్టుకున్న వీరి ఇసుక దాహానికి ఓటుతోనే బుద్ధి చెప్పాలి. పెద్దిరెడ్డి ఈ ప్రాంతాన్ని రౌడీయిజానికి అడ్డా చేశారు. పెద్దిరెడ్డి ఇక్కడ స్థానిక యువతకు ఉపాధిని దూరం చేశాడు. ఒక్క పరిశ్రమ తీసుకొచ్చింది లేదు. పైగా అమర్ రాజా లాంటి పరిశ్రమను వెళ్లగొట్టారు. ఈ ప్రాంతం ఆయన జాగీరులాగా వ్యవహరిస్తున్నారు. సభ పెట్టుకోవడానికి అంగళ్లు వచ్చిన చంద్రబాబు మీద దాడి చేయించి, తిరిగి 5 కేసులు పెట్టించాడు. పుంగనూరులో అడ్డగోలుగా మూడు పంచాయతీలను భయపెట్టి ఏకగ్రీవం చేసుకున్నారు. ఇసుక టిప్పర్ల మీద వీళ్ల పేరుంటే ఎవరూ ఆపడానికి లేదు. పులిచర్లలో ఓ సగటు మనిషి ప్రశ్నిస్తే అతడి రెండు చేతులు విరగ్గొట్టారు. కూటమి ప్రభుత్వం వస్తేనే శాంతి భద్రతలు చాలా బలంగా ఉంటాయి. సగటు మనిషికి రక్షణ కల్పించే బాధ్యత తీసుకుంటాం. ఇక్కడి యువత కోపం, కసి మనల్ని ఎవడైతే బాధ పెడుతున్నాడో వాళ్లమీద చూపించాలి. ఆయన ప్రాంతానికి అమూల్ రాదు.. శ్రీజ డెయిరీని నాశనం చేశారు రూ.10 వేల కోట్ల జీఎస్టీని ప్రభుత్వానికి ఎగ్గొట్టిన వ్యక్తి పెద్దిరెడ్డి.. అతడి గుంపు. ఈ ప్రాంతానికి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఫాక్షనిజం, రౌడీయిజం తీసుకొచ్చారు. ఈ రౌడీయిజం పోవాలి అంటే కూటమి రావాలి. ఇలాంటి వారికి తగిన బుద్ధి చెప్పాలి. ఎన్నో వేల మందికి ఉపాధి చూపించే హెరిటేజ్ ను తీసేస్తానని చెప్పిన జగన్ అమూల్ ను తీసుకొచ్చాడు. రాష్ట్రమంతా అమలయ్యే అమూల్ పాలు పెద్దిరెడ్డి ఇలాకాలో కనిపించవు. తన శివశక్తి డెయిరీ కోసం అమూల్ ఉండదు. గతంలో ఈ ప్రాంతంలో మహిళలతో నడిచే శ్రీజ డెయిరీ 5 వేల లీటర్ల పాలు సేకరించేది. దాన్ని రాకుండా చేశారు. శ్రీజ డెయిరీను ఈ ప్రాంతంలో నాశనం చేశారు. వీళ్ల జోలికి ఎవరు వచ్చినా వాళ్లని నాశనం చేసే ఆలోచన వీళ్లది. ఎంతకాలం వీరి దాష్టికాలను భరిస్తాం. అసలు ఈ ముఖ్యమంత్రికి క్లాస్ వార్ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు.

**ప్రసాద్ స్కీంలో ఈ ప్రాంత అభివృద్ధి..** ప్రజలకు ఏ సమస్య వచ్చినా మీ గొంతునవుతా. అన్నమాచార్య, కన్నప్ప వంటి మహానుభావులు తిరిగిన నేల ఇది. పర్యాటకంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయవచ్చు. సోమశిల బ్యాక్ వాటర్ ను పర్యాటక ప్రాంతంగా, బౌద్ధరామాలు, సిద్ధవటం కోట, ఒంటిమిట్ట క్షేత్రం, నందలూరు సోమనాథ ఆలయం వంటి అన్ని ప్రాంతాలను ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దవచ్చు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న “ప్రసాద్” స్కీం ద్వారా ఈ ప్రాంతాలను కలిపే అద్భుత ప్రాంతాలకు చేయవచ్చు. దీన్ని ఈ ప్రాంతానికి తీసుకు రావాలంటే కూటమి ప్రభుత్వం రావాలి. ప్రజల భవిష్యత్తు కోసం దశాబ్దంగా పోరాటం చేస్తున్నా. నాకు ఇదేమీ సులభంగా రాలేదు. కష్టపడ్డాను. రాయలసీమలో కూడా వైసీపీని నేలకొరిగేలా చేస్తాం. మీరు ఎవరికీ, దేనికి భయపడకండి. మీరు నిర్భయంగా ఓటేయండి. మీ ప్రాణానికి నా ప్రాణం అడ్డుపెట్టి కాపాడుకుంటా. జగన్ ను మీరు వేసే ఓటు ద్వారా అధ:పాతాళానికి తొక్కిపడేయండి. కూటమి ప్రభుత్వాన్ని నిండు మనసుతో ఆశీర్వదించండి. రాజంపేట ఎంపీగా కిరణ్ కుమార్ రెడ్డికి, ఎమ్మెల్యే అభ్యర్థిగా బాల సుబ్రమణ్యంకి ఓటు వేయండి” అని కోరారు. ఈ సభలో జనసేన పార్టీ నాయకులు సుంకర శ్రీనివాస్, అతికారి దినేష్, శ్రీనివాస రాజు పాల్గొన్నారు.

# మా వయస్సు మీరిపోతుంది... ఈ తెలంగాణ మీది... భవిష్యత్తు మీది ఆలోచించండి: కేసీఆర్

- బీజేపీ నుంచి నలుగురు ఎంపీలుగా గెలిచి ఒక్క రూపాయి పని చేశారా? అని ప్రశ్న
- బీజేపీ పదేళ్ల పాలనలో ఏ వర్గానికి న్యాయం జరగలేదని విమర్శ
- భువనగిరిలో కాంగ్రెస్, బీజేపీ మిలాఖత్ అయి బీఆర్ఎస్ చైర్మన్‌ను దించేశాయని ఆగ్రహం



**సూర్యాపేట,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** బీజేపీ నుంచి గత లోక్ సభ ఎన్నికల్లో నలుగురు ఎంపీలు గెలిస్తే ఒక్క రూపాయి పని అయినా చేశారా? ఇప్పుడు గెలిపిస్తే ఏం చేస్తారు? మా వయస్సు మీరిపోతుంది... ఈ తెలంగాణ మీది.. భవిష్యత్తు మీదే.. రాష్ట్రాన్ని ముందుకు నడిపేది యువత. పార్లమెంట్‌లో ఏం జరుగుతుంది? ఎవరు గెలిస్తే మేలు జరుగుతుందనేది యువకులు ఆలోచించాలని కేసీఆర్ అన్నారు. సూర్యాపేట రోడ్డు షోలో కేసీఆర్ మాట్లాడుతూ... పదేళ్ల బీజేపీ పాలనలో ఏ వర్గానికి న్యాయం జరగలేదన్నారు. మేకిన్ ఇండియా, సబ్ కా సాథ్ సబ్ కా వికాస్, బేటీ బచావో బేటీ పడావో వంటి నినాదాలు ఇవ్వడం తప్ప చేసిందేమీ లేదని విమర్శించారు. దేశవ్యాప్తంగా 18 లక్షల ఉద్యోగ ఖాళీలు ఉన్నప్పటికీ మోదీ ప్రభుత్వం భర్తీ చేయలేదన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడ చూసినా మహిళలపై దౌర్జన్యాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. దళిత, పేద మహిళలపై దాడులు జరుగుతున్నాయన్నారు. మోదీ పాలనలో రూపాయి డాలర్ మారకంతో 83కు పడిపోయిందన్నారు. ఒక పార్టీయేమో దేవుడి పేరు చెప్పి ఓటు అడిగితే... ఇంకో పార్టీయేమో ఏ ఊరికి వెళితే ఆ ఊరి దేవుడి మీద ఒట్టు పట్టుకొని ఓటు అడుగుతోందని ఎద్దేవా చేశారు. యాదాద్రి దేవాలయాన్ని నిర్మించిన మనం ఎప్పుడూ ఆ గుడిని చూపించి ఓటు అడగలేదన్నారు. తాము ఎవరికో బీ టీమ్ అంటూ ఇతర పార్టీలు ఆరోపిస్తున్నాయని... కానీ భువనగిరిలో బీజేపీ, కాంగ్రెస్ మిలాఖత్ అయి బీఆర్ఎస్ చైర్మన్‌ను దించేశాయని మండిపడ్డారు. దేశంలో ఎన్నో సమస్యలు ఉంటే బీజేపీ అక్షితలు, పులిహోర, తీర్థాలు, కాషాయ జెండాలు అంటోందని... వీటితో కడుపు నిండుతుందా? అని ప్రశ్నించారు. తాను సీఎంగా ఉన్నప్పుడు బోర్లకు మీటర్లు పెట్టమని హెచ్చరించినా తాను తలొగ్గలేదన్నారు. ఇప్పుడు బీజేపీకి ఓటేస్తే కనుక మోటార్లకు మీటర్లు వస్తాయని హెచ్చరించారు. మోదీ అధికారంలోకి రాగానే ఖమ్మంలోని ఏడు మండలాలను ఏపీలో కలిపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 400 మెగావాట్ల సీలేరు ప్రాజెక్టును ఏపీకి అప్పజెప్పారన్నారు. మోదీ లేకుండా, బీజేపీ లేకుండా కేంద్రంలో ఏ ఇతర ప్రభుత్వం అధికారంలో ఉన్నా తెలంగాణకు మంచి లాభం జరిగేదని అభిప్రాయపడ్డారు. తెలంగాణకు నష్టం జరిగింది బీజేపీ వల్లే అని ఆరోపించారు.

# దేశంలో ఏపీ తప్ప రాజధాని లేని రాష్ట్రం ఉందా?: షర్మిల



**విజయవాడ,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. పోలవరం పూర్తి, రాజధాని నిర్మాణం సహా అన్ని సమస్యలకూ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పరిష్కారం లభిస్తుందని చెప్పారు. కులమతాలకు అతీతంగా అందరినీ అక్కునే చేర్చుకునే పార్టీ తమదన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా విజయవాడలోని కృష్ణలంక రాణిగారితోటలో నిర్వహించిన బహిరంగ సభలో ఆమె మాట్లాడారు. దేశంలో ఏపీ తప్ప రాజధాని లేని రాష్ట్రం ఉందా? అని ప్రశ్నించారు. వాషింగ్టన్ డీసీని మించిన రాజధానిని కడతానని చెప్పిన జగన్.. కట్టారా? అని నిలదీశారు. వైకాపా పాలనతో రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని.. పరిశ్రమలు రాలేదన్నారు. ఈ పరిస్థితులతో యువతకు ఉద్యోగాలు ఎలా వస్తాయని ప్రశ్నించారు. అభివృద్ధి విషయంలో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. మాయమాటలతో కాకుండా మంచి చేసేవాళ్లకు ప్రజలు ఓట్లేయాలని షర్మిల పిలుపునిచ్చారు.

# విద్యుత్ రంగంపై మాజీ సీఎం కేసీఆర్ అవాస్తవ ప్రకటనలు

- పార్లమెంటు ఎన్నికల ముందు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం
- చర్చకు సిద్ధం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- ఇటీవల ఓ మీడియా ఛానల్ ఇంటర్వ్యూలో, తాజా బహిరంగ సభలో మాజీ సీఎం కేసీఆర్ ప్రకటనలకు దీటుగా స్పందించిన డిప్యూటీ సీఎం



**హైదరాబాద్,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో విద్యుత్ రంగం కోలుకోలేని నష్టాలకు గురి అయింది. వారి అసమర్థత, నిర్లక్ష్యం మూలంగా అప్పుల ఊబిలోకి నెట్టారు. అవరోధాలు అన్నిటిని అధిగమించి రెప్పపాటు కూడా కరెంటు పోకుండా చర్యలు తీసుకుంటున్నాం. రాబోయే 30 ఏళ్లకు రాష్ట్ర ప్రజల విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని వాటిని సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా రాష్ట్ర ప్రజలందరి ఆశీస్సులతో ముందుకు సాగుతున్నాము. ఈ నేపథ్యంలో పార్లమెంటు ఎన్నికల ముందు బీఆర్ఎస్ అధ్యక్షుడు చేస్తున్న ప్రకటనలు వాస్తవాలపై చర్చకు సిద్ధం అని డిప్యూటీ సీఎం, విద్యుత్తు, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క సవాల్ విసిరారు. ఈ మేరకు గురువారం మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు. దీర్ఘకాలిక అవసరాల కోసం చత్తీస్గడ్ రాష్ట్రం నుంచి విద్యుత్తు కొనుగోలు చేశామని మాజీ సీఎం కేసీఆర్ మాటల్లో వాస్తవం లేదు. 6 మే 2017 నుంచి 1000 మెగావాట్ల విద్యుత్ సరఫరాకు డిసెంబర్ 2014లో ఒప్పందం చేసుకున్నారు. కానీ తెలంగాణ డిస్కమ్ లకు 300 నుంచి 400 మెగా ఓట్ల కన్నా ఎక్కువ సరఫరా చేయలేదు. పైగా ఏప్రిల్ 2022 నుంచి విద్యుత్ సరఫరా పూర్తిగా ఆపేశారు. చత్తీస్గడ్ రాష్ట్రం తో చేసుకున్న ఒప్పందాన్ని అమలు చేయించడంలో ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. మేము యూనిట్కు 13 రూపాయలు చొప్పున వెచ్చించి కొనుగోలు చేసినట్లు కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేస్తున్నారు మేము కొనుగోలు చేసింది యూనిట్ కు రూ 3.90 మాత్రమే అని కేసీఆర్ అంటున్నారు. నాటి పాలకులు విద్యుత్ యూనిట్కు రూ. 20 చొప్పున చెల్లించి కొనుగోలు చేశారు. వాస్తవ మా? కాదా? ఇది రికార్డుల్లో నమోదు చేయబడి ఉంది. చర్చకు నేను సిద్ధం అని డిప్యూటీ సీఎం ప్రతి సవాల్ విసిరారు. ఎన్ టి పి సి ఒక్కో యూనిట్ 15 రూపాయలు చొప్పున చెల్లిస్తే విద్యుత్ సరఫరా చేస్తానని అన్నది. అందుకు మేము ఒప్పుకోలేదని మాజీ సీఎం ప్రకటించడం వాస్తవ దూరం. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 ప్రకారం కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్ టి పి సి యూనిట్ కు రూ.5.60 చొప్పున సగటున ధర నిర్ణయించి 1600 మెగావాట్ల విద్యుత్తును తెలంగాణ డిస్కమ్ లకు సరఫరా చేసింది. తాజా కాంగ్రెస్ ప్రభుత్వం యూనిట్ కు 13 రూపాయల కన్నా ఎక్కువే చెల్లించి కొనుగోలు చేస్తుందని బిఆర్ఎస్ అధ్యక్షుడు ఆరోపించారు. డిసెంబర్ 2023 నుంచి తెలంగాణ డిస్కమ్స్ కొనుగోలు చేసిన విద్యుత్తు ఒక్కో యూనిట్ సగటు ధర 5.34 మాత్రమే. మేము యూనిట్ కు 13 రూపాయలు చొప్పున చెల్లించి కొనుగోలు చేశామనేది పచ్చి అబద్ధం. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సమయంలో 7700 మెగావాట్ల విద్యుత్తు అందుబాటులో ఉండేది. ప్రస్తుతం 19 ,000మెగావాట్ల విద్యుత్ ఉంది. అయినా కెసిఆర్ పక్కకు పోగానే కరెంటు కోతలు మొదలయ్యాయి. ఇది రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటన. పూర్తి అవాస్తవాలతో కూడిన ప్రకటన అని డిప్యూటీ సీఎం తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో స్థాపిత థర్మల్ విద్యుత్తు సామర్థ్యం 2080 మెగావాట్లు మాత్రమే. ఇందులో 1000 మెగావాట్లు ఛత్తీస్గడ్ నుంచి సేకరించారు. ఇది ఏప్రిల్ 20 22 లోనే విద్యుత్ సరఫరాను నిలిపివేసింది. మిగిలిన 10 80 మెగావాట్ల థర్మల్ కెపాసిటీని భద్రాద్రి (Btps) లో సబ్ క్రిటికల్ టెక్నాలజీని ఉపయోగించి అధిక వ్యయంతో నిర్మించారు. రాష్ట్రంలోని మిగిలిన అన్ని థర్మల్ మరియు హైడల్ ప్రాజెక్టులు గత ప్రభుత్వాలచే 2014 కి ముందే ప్రారంభించారు. డిసెంబర్ 20 23 నుంచి రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేనంత అత్యధిక విద్యుత్ సరఫరాను చేసింది. తెలంగాణ డిస్కములు రాష్ట్రంలో అత్యధికంగా 15, 623 మెగా వాట్లు మరియు 308.4 మిలియన్ యూనిట్ల విద్యుత్ డిమాండ్ ను సాధించాయి. గ్రేటర్ హైదరాబాద్ లో కూడా రికార్డ్ స్థాయిలో 4093 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ను తట్టుకొని నిలబడ్డాయి. డిసెంబర్ 23 నుంచి రాష్ట్రంలో విద్యుత్ కోతలు విధించిన సందర్భమే లేదు. గత పది ఏళ్లలో నాసిరకం నాణ్యతలేని లైన్లు ట్రాన్స్ఫార్మర్లు మరియు ఇతర ఆస్తుల నిర్వహణ సాంకేతిక లోపాల కారణంగా తీవ్ర అంతరాయాలకు దారి తీసింది.


కార్నర్‌స్టోన్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ వారిచే గుర్తింపు పొందిన విద్యాసంస్థ
ఎల్.ఐ.సి. ఆఫీస్ బిల్డింగ్, పెట్రోల్ బంక్ ఎదురుగా, ఆటపాక - కైకలూరు
బాయ్స్ & గరల్స్ కు హాస్టల్ సౌకర్యం కలదు.
అడ్మిషన్లు జరుగుచున్నవి
100%ఉద్యోగ అవకాశాలు గల ఒకేషనల్ కోర్సులు
విద్యార్హత : 10th పాస్ లేదా ఇంటర్ ఫెయిల్ కోర్సు కాలవ్యవధి 2 సంవత్సరములు
మా విద్యార్థుల సాధించిన ఘనవిజయాలు..
2 MLT :
P. Sravanthi - 881
V. Santhosh - 859
P. Swaroopa - 835
2 MPHW :
G. Holy Rani - 932
G. Reshma - 931
B. Neelima - 921
Annapurna - 917
1 MLT :
P. Jyostna Nagadevi - 465
M. Anuswetha - 450
G. Swapna - 443
1 MPHW :
G. Neha - 449
B. Anjali Deepika - 418
Sk. Karishma - 413
V. Sukanya - 411
బి.బాలాజీ M.Sc., Bio-Chemistry, DMPHA
టి.గంగారత్నం, GNM
కె.సత్యవేణి M.Sc., Physics
ఎస్.మేరి, GNM
మేఘన B.Sc., computer
ప్రిన్సిపాల్ బి.లక్ష్మీనారాయణ M.A., B.Ed.
సెల్ : 8106191051

## సంక్షేమ పాలన చూసి ఓటేయండి - ఎంపీ గొల్ల బాబురావు



**అమలాపురం,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** జగనన్న పాలనలో జరుగుతున్న సంక్షేమాన్ని చూసి ప్రతి ఒక్కరూ తమ ఓట్లను ఫ్యాను గుర్తుకే వేయాలని ఎంపీ(రాజ్యసభ సభ్యుడు) గొల్ల బాబురావు పిలుపునిచ్చారు. అల్లవరం మండలం డి.రావులపాలెంలో గురువారం అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మంత్రి పినిపే విశ్వరూప్ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో అభ్యర్థి విశ్వరూప్ తో కలిసి ఎంపీ బాబురావు, అమలాపురం నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకుడు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు లు పాల్గొని ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అమలాపురం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలోనూ అభివృద్ధి చేస్తున్న విశ్వరూప్ ను పార్లమెంట్ అభ్యర్థిగా పోటీలో ఉన్న రాపాక వరప్రసాద రావును అధిక మెజార్టీతో గెలిపించి అమలాపురం నియోజకవర్గంను మరింత అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. నవరత్నాలు వంటి సంక్షేమ పథకాలతో వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని ప్రజలకు మరింత మేలు జరగాలన్నా మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని సిఎం చేసుకోవాలని కోరారు.కూటమి పేరుతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్న చంద్రబాబు కల్లబొల్లి మాటలను నమ్మవద్దన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధి సంక్షేమం వైఎస్సార్ సిపి ప్రభుత్వం లోనే సాధ్యమైందన్నారు.మళ్లీ సిఎం గా జగనన్నను గెలిపించుకోవాలని వారు కోరారు..

## పించన్ దారుల మద్దతు టీడీపీకే



**కాకినాడ,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** ఆంధ్ర పింఛన్ దారుల పార్టీ తెలుగుదేశం పార్టీకి పూర్తి మద్దతు ఇస్తుందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి సుబ్బరాయన్ అన్నారు. గురువారం కాకినాడలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సుబ్బరాయన్, పార్టీ ప్రధాన కార్యదర్శి బి పెద్దన్న గౌడ్, ట్రెజరర్ పి నాగభూషణలు విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడున్నర దశాబ్దాల ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేసే ప్రభుత్వ పథకాలను ప్రజలకు, సమాజానికి ముందు ఉంచడంలో ఉద్యోగులుగా తమ వంతు పాత్రను పోషించామన్నారు. పదవీ విరమణ అయిన తరువాత ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం తమకు పింఛన్లు సకాలంలో ఇవ్వలేక ఇంకా పిఆర్సి, డిఏ వంటి పెండింగు బకాయిలు ఉన్నాయన్నారు. అందువల్ల సుమారుగా ఉద్యోగికి నుండి 3 లక్షల రూపాయల వరకు బకాయి పడినట్లు చెప్పారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి లేక అప్పులలో రాష్ట్రం కూరుకుపోయిందన్నారు. ప్రస్తుతం కేంద్రం నిధులు ప్రజలు పన్నులతో ప్రభుత్వాన్ని నిర్వహించాలసిన పరిస్థితి వచ్చిందన్నారు. తక్షణమే పాలన వైఫల్యం చెందిన సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని ఓడించాలని ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ తరపున ప్రచారం చేస్తున్నట్లు వారు చెప్పారు. ఇంకా ఈ సమావేశంలో బిఎస్ఎన్ మూర్తి, వెంకటేశ్వరరావు, చల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దర్శకుడు బోయపాటి శ్రీను పుట్టినరోజు వేడుకలు



**కాకినాడ,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** టాలీవుడ్ సక్సెస్ ఫుల్ దర్శకుడు బోయపాటి శ్రీను జన్మదిన వేడుకలు నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.స్థానిక సాయిబాబా మందిరంలో అభిషేకాలు,అనంతరం విభిన్న ప్రతిభావంతురాలు,ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు కేక్ కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఫౌండేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ, విశాఖ జిల్లా ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కంచరాపు రవి వర్మ,నెల్లూరు జిల్లా ఫౌండేషన్ అధ్యక్షులు పల్లపోతు వెంగళరావు ఏర్పాటుచేసిన భోజనాలను అన్నా ఎన్టీఆర్ జనార్ధన్ క్యారేజ్ ద్వారా 720వ రోజు పేదలకు పంపిణీ చేశారు. సుబ్బు మాట్లాడుతూ దర్శకుడు బోయపాటి శ్రీను కమ్మర్షియల్ చిత్రాలే కాకుండా సందేశాత్మక చిత్రాలు కూడా నిర్మించారని, భవిష్యత్తులో విజయవంతమైన చిత్రాలను అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ ప్రెసిడెంట్ కర్రి వీరబాబు, పత్తిపాడు ఫౌండేషన్ అధ్యక్షులు అడపా జగదీష్,రూరల్ ఫౌండేషన్ అధ్యక్షులు మండపాక నాగబాబు, శ్రీను పోలిశెట్టి, శ్రీను, కాశీం, ఫౌండేషన్ సభ్యులు బోయపాటి అభిమానులు పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థిగా చినబాబు నామినేషన్





**కాకినాడ,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** కాకినాడ సిటీ నియోజకవర్గ ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థిగా అనుసూరి చినబాబు గురువారం నామినేషన్ దాఖలు చేశారు.కాకినాడ నగరపాలక సంస్థలో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి జె.వెంకట్రావుకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ, బుల్లితెర నటుడు బాలాజీ,బద్రినాధ్,వాడకట్టు శ్రీనివాస్,చరణ్ చైతన్య,నరాల శ్రీనివాస్,ఆకుల సత్యన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చిరంజీవి భేరి నిహాల్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు



**తాండూరు,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** తాండూరు, అయ్యప్ప నగర్ లో శ్రీమతి శ్రీ భేరి అనూష – బేరి ప్రశాంత్ యాదవ్ దంపతుల కుమారుడు చిరంజీవి బేరి నిహాల్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల్లో బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ పాల్గొని చిరంజీవి బేరి నిహాల్ యాదవ్ ని నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని, భవిష్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, విజయాలను సాధించాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, గ్రామాన, రాష్ట్రాన, దేశాన నీహల్ ఉనికిని చాటుకోవాలని, భేరి వంశానికి చక్కని పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి రామచంద్రయ్య యాదవ్,కావలి ఆంజనేయులు యాదవ్ , కావలి సత్యనారాయణ యాదవ్, కావలి మాణిక్యం యాదవ్, కావలి శ్రీనివాస్ యాదవ్, భేరి అనుష ప్రశాంత్ యాదవ్, కావలి సురేష్ యాదవ్, కావలి తిరుమలయ్య యాదవ్, గోవు చంద్రశేఖర్ యాదవ్, జగన్ జంగయ్య యాదవ్, నర్సింలు యాదవ్, గొర్ల రఘు యాదవ్, వెంకటేష్ యాదవ్, విజయ్ యాదవ్, మహేష్ యాదవ్, చింటూ గౌడ్, అరుణ్ యాదవ్, కుటుంబ సభ్యులు స్నేహితులు శ్రేయోభిలాషులు తదితరులు భేరి నిహల్ యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి....

- అభివృద్ధి చేసి చూపిస్తా.....
- వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్ట రేణుక ....





**నందవరం,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక ,సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి గురజాల, రాయచోటి, నాగలదిన్నె,గ్రామాల్లో రోడ్ షో నందవరం మండలం గురుజాల, రాయచోటి, నాగలదిన్నె గ్రామాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక , సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆయా గ్రామాల నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు.వారు మాట్లాడుతూ ఒకసారి నాకు అవకాశం ఇవ్వండి. ఎమ్మిగనూరు నియోజవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని మీకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండి మీకు సేవలు చేసుకుంటానని అన్నారు.మే 13 న జరగబోయే ఎలక్షన్లలో ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నాకు,ఎంపీ అభ్యర్థి అయిన బి.వైరామయ్యకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి వేయించి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బుట్టా శివ నీలకంఠ ,మండల అధ్యక్షులు బిఆర్ బసిరెడ్డి, శివారెడ్డి గౌడ్, కనకవీడు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ఆర్ లక్ష్మి కాంత్ రెడ్డి,నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు విరుపాక్షి రెడ్డి, పేట శ్రీనివాస్ రెడ్డి గ్రామ సర్పంచ్లు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించేందుకు యువత సిద్దంగా ఉన్నారు - వల్లూరి కిరణ్



**విజయవాడ, ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** ఎన్నికలకు ముందు 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అన్న జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మాట తప్పి మడమ తిప్పి నిరుద్యోగుల్ని నిలువునా ముంచారని టీడీపీ యువనేత వల్లూరి కిరణ్ మండిపడ్డారు. గురువారం నాడు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.....జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చి 5 ఏళ్ల ముగుస్తున్నా...ఇంతవరకు ఒక్క జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదు. మెగా డీఎస్సీ అన్న జగన్ రెడ్డి..ఐదేళ్లలో కనీసం ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయలేదు. వైసీపీ పాలనలో యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు లేక నిరాశ నిస్పృహలో కూరుకుపోయారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నివేదిక ప్రకారం గ్రాడ్యుయేట్లలో 24 శాతం నిరుద్యోగంతో దేశంలోనే ఏపీ ప్రథమ స్థానంలో ఉంది. రాష్ట్రంలో పట్టభద్రుల నిరుద్యోగిత జాతీయ సగటు కంటే 11 శాతం అధికంగా ఉంది. బీహార్, పశ్చిమ బెంగాల్ రెండు రాష్ట్రాల్లో కలిపి నిరుద్యోగుల ఆత్మహత్యల కంటే ఏపీలోని నిరుద్యోగుల ఆత్మహత్యలే ఎక్కువ. నిరుద్యోగుల ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో ఏపీ 12 వ స్థానంలో ఉంది, గతేడాది దేశవ్యాప్తంగా 15,783 మంది ఆత్మహత్యలు చేసుకుంటే అందులో 2.30 శాతం మంది మన రాష్ట్రం వారే. డిగ్రీ, పీజీ, బీటెక్, ఎంటెక్ వంటి కోర్సులు చదివి కొంత హమాలీ పనులు, పొలం పనులకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. లక్షకుపైగా ఎస్సీ,ఎస్టీ,బ్యాక్ లాగ్ పోస్టులు ఖాళీలున్నా..భర్తీ చేయకుండా ఆవర్గాల యువతకు ద్రోహం చేశారు. నాడు హోదాతోనే ఉద్యోగాల విప్లవం అన్న జగన్ నేడు హోదా ఎందుకు నోరు మెదపటం లేదు? వైసీపీ ఎంపీలు ప్రధాని కాళ్లకు మొక్కటం తప్ప ఏనాడైనా పార్లమెంట్ లో హోదా గురించి కేంద్రాన్ని ప్రశ్నించారా? యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించకపోగా రాష్ట్రాన్ని గంజాయి,హెరాయిన్, డ్రగ్స్, నాసికరం మద్యంకి నిలయంగా మార్చి యువతను నిర్వీర్యం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించేందుకు యువత సిద్దంగా ఉన్నారని వల్లూరి కిరణ్ అన్నారు.

# ఉరకలిత్తిన ఉత్సాహం...

- ఉప్పొంగిన జనసంద్ర నడుమ సునీల్ నామినేషన్





**కాకినాడ,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** ఉరకలెత్తిన ఉత్సాహం, ఉప్పొంగిన జనసంద్రంలా స్వచ్ఛందంగా తరలి వచ్చిన అశేష అభిమానులను జయ జయ ధ్వనుల నినాదాలతో ఆనందభారతి గ్రౌండ్ నుండి ర్యాలీ కలెక్టరు కార్యాలయానికి బయలుదేరిన వైఎస్సార్సీపీ కాకినాడ పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థిగా చలమశెట్టి సునీల్ నామినేషన్ దాఖలు చేశారు. గురువారం ఉదయం ఈ భారీ ర్యాలీ మెయిన్ రోడ్, బాలాజీ చెరువు సెంటర్, ప్రభుత్వ ఆసుపత్రి, జిల్లా పరిషత్ మీదుగా జిల్లా కలెక్టర్ కార్యాలయంనకు చేరుకొని నామినేషన్ దాఖలు చేసిన అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ కాకినాడ పార్లమెంట్ పరిధిలో ఉన్న అన్ని సమస్యలపై తనకు దృష్టి ఉందని చెప్పారు. నాలుగు పర్యాయాలు కాకినాడ పార్లమెంట్ నుండి పోటీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. తనను విమర్శించిన జనసేనాని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను ఖండించారు. పవన్ మాదిరిగా తాను నియోజకవర్గంలను మార్చుకోలేదని గత నాలుగు పర్యాయాల నుండి కాకినాడ ఎంపీ స్థానం తరుపున పోటీ చేస్తున్నానని చెప్పారు. పవన్ ఈ విషయాన్ని తెలుసుకోవాలని సూచించారు. సునీల్ వెంట కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీ వంగా గీత, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ,కౌడ చైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి,జమ్మలమడక నాగమణి,వైకాపా నేతలు,అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైకిల్ గుర్తు పై ఓటువేసి ఎమ్మెల్యే గా నన్ను గెలిపించండమ్మా..!

- మైలవరం పట్టణంలో గడపగడప కు ఎన్నికల ప్రచారం నిర్వహించిన వసంత







**మైలవరం,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** సైకిల్ గుర్తు పై ఓటువేసి ఎమ్మెల్యే గా మరోసారి నన్ను గెలిపించండమ్మా..గెలిపించండయ్యా..అంటూ మైలవరం నియోజకవర్గం తెదేపా కూటమి అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్ ఓటర్లను అభ్యర్థించారు.సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మైలవరం పట్టణంలో ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ పర్యటించారు. ఆయనకు మహిళలు హారతులు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించిన వివరిస్తూ కరపత్రాలను పట్టణ వాసుల కు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ , జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులను సత్కరించిన శొంఠి నాగరాజు



**పెడన,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి బహిరంగ సభ విజయవంతమైన నేపథ్యంలో సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులను ఆ పార్టీ అభ్యర్థి సొంటి నాగరాజు ఘనంగా సత్కరించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాగరాజు మాట్లాడుతూ త్వరలోనే షర్మిలారెడ్డి బంటుమిల్లి కృత్తివెన్ను మండలాల్లో కూడా పర్యటించనున్నట్లు తెలిపారు. పట్టణంలో జరిగిన బహిరంగ సభ విజయవంతమైందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ సిహెచ్ వి అప్పారావు ఆకురాతి జనార్దన్ జన్యావులలీలా కృష్ణ సిరివెళ్ల రామకృష్ణ రాగి రమేష్ మస్తాన్ ఖాన్ లను ఘనంగా సత్కరించారు.

## ఎంపీపీ గరుడ ప్రసాద్ తనయుని ప్రథమ వర్ధంతిలో ప్రముఖుల నివాళులు



**కృత్తివెన్ను,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను ఎంపీపీ కూనసాని గరుడ ప్రసాద్ యొక్క పెద్ద కుమారుడు వంశీకృష్ణ గత సంవత్సరం ప్రమాదవశాత్తు మరణించిన సంగతి విదితమే! నేడు ఆయన ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని ఎంపీపీ గరుడ ప్రసాద్ తన కుటుంబ సభ్యులతో వంశీకృష్ణ యొక్క ఏడు అడుగుల విగ్రహాన్ని అతని జ్ఞాపకార్థం తన ఇంటి ప్రాంగణంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వైయస్సార్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ సింహాద్రి, మాజీ డిప్యూటీ స్పీకర్, తెలుగుదేశం నాయకులు బురగడ్డ వేదవ్యాస్, పెడన నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రాము, జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక,తదితరులుపాల్గొని, వంశీకృష్ణ యొక్క విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఎంపీపీ గరుడ ప్రసాద్ కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియపరిచారు. వీరితో పాటు నియోజకవర్గస్థాయి ఎంపీపీలు,జడ్పిటిసిలు, సర్పంచులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు..



**ఎమ్మిగనూరు,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** ఎమ్మిగనూరు నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థిగా మరొకసారి ఎస్టి నాయకులు వైజె ఈరన్న స్థానిక తహశీల్దార్ కార్యలయంలో గురువారం ఉదయం నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మిగనూరు అభివృద్ధి కొరకు ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి గా నామినేషన్ వేయడం జరిగింది మే 13న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో మంచి మెజార్టీ తో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్టి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిభకు పట్టం పేద విద్యార్థికి వితరణ



**విస్సన్నపేట,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రానికి చెందిన అల్లాడి జోగేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుతూ 10వ తరగతి పరీక్షా ఫలితాలలో 517 మార్కులు సాధించడం జరిగింది . పేద విద్యార్థి కావడంతో ఉన్నత చదువుల కొరకు శ్రీ గంగా పార్వతీ సమేత చంద్రశేఖర స్వామి వారి ఆలయ చైర్మన్ కుక్కడపు వెంకటరత్నం హనుమాన్( లడ్డు) 5000 రూపాయలు వితరణగా అందించడం జరిగింది. ఆర్యవైశ్య ప్రముఖులు కే శ్రీరాంబాబు కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## 55 కుటుంబాలకు బిజెపి తీర్థం



**విస్సన్నపేట,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గ పరిధిలో 55 కుటుంబాలు ప్రధానమంత్రి మోడీజీ పరిపాలనచి బిజెపిలో చేరినట్లు నియోజవర్గ బిజెపి కన్వీనర్ పెనుగొండ రామచంద్ర రావు మీడియా సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు టిసుమ పలువురు జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు

## వేణుగోపాల స్వామి దేవస్థానం చైర్మన్ కు ఘన సన్మానం



**గిద్దలూరు,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** ప్రకాశం జిల్లా , రాచర్ల మండలంలోని, జే.పుల్లల చెరువు గ్రామం సమీపంలో వెలిసిన నెమలిగుండ్ల రంగస్వామి దేవస్థానం నందు జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా గిద్దలూరు లోని వేణుగోపాల స్వామి దేవస్థానం చైర్మన్ ఓబిలిబోయిన.వెంకటయ్య ముఖ్య అతిథిగా యాదవ సత్రంకు వెళ్ళారు. ఈ సందర్భంగా నెమలిగుండ రంగస్వామి లోని శ్రీ గోపాలకృష్ణ యాదవ అన్నదాన సత్రం అధ్యక్షులు వేల్పుల పెద్ద రాజయ్య మరియు కమిటీ సభ్యులు కలిసి ఓబిలిబోయిన.వెంకటయ్య కు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ మేకనబోయిన. గురు ప్రసాద్ యాదవ్, జంగాల బాలయ్య యాదవ్, చల్లా రమేష్ యాదవ్, పీరయ్య యాదవ్, బండి రాజగోపాల్ యాదవ్, సుబ్బరాయుడు యాదవ్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో ఇండియా కూటమిదే అధికారం

## సమైక్యాంధ్ర రాష్ట్ర అధ్యక్షుడు గొంటి కుమార్ చౌదరి యాదవ్




**హైదరాబాద్, ఏప్రిల్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: 2024లో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో కేంద్రంలో ఇండియా కూటమికే అధికారం దక్కుతుందని ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సమైక్యాంధ్ర రాష్ట్ర అధ్యక్షుడు గొంటి కుమార్ చౌదరి యాదవ్ అన్నారు. తెలంగాణ వద్దని, తెలుగు వారంతా కలిసి ఉండాలని ఇండియా కూటమి ఆశించినా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత కేసీఆర్ తెలంగాణ ముఖ్యమంత్రిగా 10 ఏళ్లు పనిచేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని కుమార్ చౌదరి యాదవ్ అన్నారు. 2023లో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత అమలు చేస్తామన్న పథకాలు సరిగా అమలు జరగడం లేదని, ప్రజలు అంటున్నారన్న ప్రశ్నకు సమాధానంగా ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలకే అన్ని పథకాలు అమలు జరగాలంటే సాధ్యపడుతుందా! కొత్తగా ఏర్పడిన చిన్న సంసారంకూడా సవ్యంగా సాగాలంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ ఇబ్బందులను ఎదుర్కొంటూ ఇప్పటికే కొన్ని పథకాలు అమలు చేసిందన్నారు. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ. 500 లకే గ్యాస్ సిలెండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేస్తోందన్నారు. మిగతా పథకాలను ఎన్నికల కోడ్ వల్ల అమలు చేయలేక పోతోందని, ఎన్నికల అనంతరం వాటిని ఖచ్చితంగా అమలు చేస్తోందని కుమార్ చౌదరి యాదవ్ వెల్లడించారు. ఈ విషయంలో ఎటువంటి సందేహం లేదన్నారు. పదేళ్ళలో కేసీఆర్ ఏమి చేశారు అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆర్థిక పరిస్థితి కుంటుపడుతుంది కాదా.. అని ప్రజలు అంటున్నారని ప్రశ్నించగా కర్ణాటక, కేరళ రాష్ట్రాలలో అమలు చేస్తున్నారు కదా.. అందువల్లే ఇక్కడ కూడా అమలు చేస్తున్నామని, మహిళలు తమ పుట్టినిళ్ళకు, ఇతర పనులకు వెళ్ళేందుకు వీలుకలుగుతోందన్నారు. రైతులకు బోనస్ కూడా ఇవ్వడంలేదనగా, ఎన్నికల అనంతరం వాటిని ఖచ్చితంగా అమలు చేస్తోందని కుమార్ చౌదరి యాదవ్ వెల్లడించారుకేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తరువాత టెర్రరిజంను రూపుమాపుతోందని, దొంగలు, దోపిడీ దారులకు చురకలు వేస్తూ, వారిని భయాందోళనకు గురిచేశారని, అయోధ్యలో రామ మందిర నిర్మాణం జరిగిందని ప్రధాని నరేంద్ర మోడీని యావత్ భారత ప్రజలు మెచ్చుకుంటున్నారని, 2024లో మరలా బీజేపీనే అధికారంలోకి వస్తుందని అనగా..ఒక్క రామాలయం తెస్తే సరిపోతుందా..దేశం కోసం శ్రీమతి ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు తమ ప్రాణాలు బలిచ్చారన్నారు. అసలు అయోధ్యలో రామాలయం తలుపులు తీసి పూజలు చేసేందుకు రాజీవ్ గాంధీనే అనుమతి తెచ్చారన్నారు. తెలంగాణలోని భద్రాచలంలోనూ, ఆంధ్రలోనూ రామాలయాలు, శ్రీశైలంలో శివాలయం, విశాఖపట్నం సింహాచలం దేవస్థానం, కాళేశ్వరం, పోలవరం ప్రాజెక్టులు లేవా.. మనం గమనించాలి. భారత దేశం అంటేనే లౌకికవాద దేశం. హిందూ, ముస్లిం, క్రిస్టియన్‌లతో పాటు మన దేశంలో అన్ని మతాలు వారు ఉన్నారన్నారు. అందరూ కలిసి మెలిసి ఉండాలని కుమార్ చౌదరి యాదవ్ కోరారు. 1969లో జై తెలంగాణ ఉద్యమం వస్తే ఆంధ్రా వారిని తరిమి కొట్టే పరిస్థితి వచ్చింది. తెలంగాణ ఏర్పడినపుడు అటువంటి పరిస్థితి రాలేదని, తెలంగాణలో రాజస్థాన్, ఆంధ్రా, గుజరాత్ ప్రజలు ఉంటున్నారని అందరూ కలిసి మెలిసి ఉండాలని కుమార్ చౌదరి యాదవ్ కోరారు. తెలంగాణ ప్రజలు అమాయకులు కాబట్టి కేసీఆర్ ఆటలు సాగాయన్నారు. లోక్‌సభ ఎన్నికల తరువాత బీఆర్ఎస్ పార్టీలోని చాలా మంది కాంగ్రెస్ పార్టీలోకి వస్తారని, ఇక బీఆర్ఎస్ పార్టీలో కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు, కవితలు మాత్రమే ఉంటారని, ఇక కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ భూస్థాపితం కావడం ఖాయమన్నారు. పశ్చిమ బెంగాల్‌లో జ్యోతిబాసు 20 సం.రాలు ముఖ్యమంత్రిగా పనిచేశారని, అలాగే కేసీఆర్ కూడా ముఖ్యమంత్రిగా ఉంటారని భావించామని, కానీ కేసీఆర్ స్వార్థ ప్రయోజనాల వల్ల అధికారులను కూడా న్యాయంగా పనిచేయకుండా చేశారని అందుకే ప్రజలు ఆయనను ఓడించి గుణపాఠం చెప్పారన్నారు. ఆంధ్రాలో 2024 ఎన్నికల సందర్భంగా పార్టీలవారు ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటున్నారని ఈ విషయంపై కుమార్ చౌదరి యాదవ్‌ని ప్రశ్నించగా.. అదంతా రాజకీయం. అలా చేసుకోవడం మంచిపద్ధతి కాదని, ఈ దాడులపై ఎన్నికల కమిషన్ తగు చర్యలు తీసుకుంటుందన్నారు. ఏపీలో సీఎం పదవిని ఎవరిని వరిస్తుందన్న ప్రశ్నకు సమాధానంగా ఎన్డీఏ కూటమీ వారు తమ పార్టీ అభ్యర్థుల గెలుపును బట్టి వారు ఎవరిని నియమించాలను కుంటే వారు సీఎంగా ఎన్నికవుతారన్నారు. నందమూరి తారక రామారావు నేషనల్ ఫ్రంట్ పార్టీని ఏర్పాటు చేస్తే ఎంపీ స్థానాలు తక్కువ వస్తే ఒక్క ఓటు మెజారిటీ లేకపోవడంతో ప్రధానమంత్రి పదవిని వదులుకున్నారన్నారు. వి.పి. సింగ్‌ను ప్రధాన మంత్రిని చేశారన్నారు. బీజేపీ పార్టీలో ఉన్న నాయకులంతా బ్యాంకుల కుంభకోణంలో ఉంటే వారి బకాయిలన్నీ ఎత్తివేస్తూ వారిని బీజేపీ పార్టీ సపోర్ట్ చేయడం మంచి పద్ధతి కాదన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో 545 స్థానాల్లో 300 స్థానాలు ఇండియా కూటమి సాధిస్తుంది. రాహుల్ గాంధీ ప్రధాన మంత్రిగా ఎన్నికవుతారని ఆయన నొక్కి వక్కాణించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఓటర్లంతా ఓటింగ్‌లో పాల్గొని ఓటు వేసి కేంద్రంలో ఇండియా కూటమి అధికారం చేపట్టేలా సహకరించాలని కుమార్ చౌదరి యాదవ్ కోరారు.

# సోషల్ మీడియా పోస్టులపై 24/7 నిఘా!!

కమిషనరేటులో సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్ ఏర్పాటు
ప్రొవొకేటివ్ కామెంట్స్, ఫేక్ పోస్టులపై స్ట్రిక్ట్ యాక్షన్
ఎం.శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమిషనర్




**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)** సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్‌లలో పోస్ట్ చేయబడిన మొత్తం కంటెంట్‌ను పర్యవేక్షించడానికి సోషల్ మీడియా ఏర్పాటు చేయబడింది అని, ఇది సమాజంలో మార్పును తీసుకొస్తుంది అని అన్నారు రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం. శ్రీనివాస్. ఈ మేరకు గురువారం కమిషనరేట్ కార్యాలయంలో సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటరును ప్రారంభించి మీడియాతో మాట్లాడారు సీపీ. సోషల్ మీడియా పోస్టులపై 24/7 నిఘా పటిష్టం చేస్తున్నట్లు తెలిపారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్, యూ ట్యూబ్ లలో ప్రొవొకేటివ్ కామెంట్స్, ఫేక్ పోస్టులపై స్ట్రిక్ట్ యాక్షన్ తీసుకోవడానికి పోలీసులు సిద్ధంగా ఉన్నట్లు హెచ్చరించారు. సోషల్ మీడియా వేదికగా ఏ పార్టీ వారైనా తప్పుడు పోస్టులు పెడుతూ అసత్య ప్రచారాలు, వ్యక్తిగత దూషణలు చేసేవారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, కేసులు నమోదు చేస్తామని హెచ్చరికలు తెలిపారు.

## మలేరియా పై అవగాహన ర్యాలీ నిర్వహించిన.జిహెచ్ఎంసి కమిషనర్ లు.




**కూకట్ పల్లి, ఏప్రిల్ 25(వార్తాప్రభ):** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గురువారం మూసాపేట సర్కిల్ ఎంటోమొలజీ విభాగం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ చేయడం జరిగింది, ఈ ర్యాలీలో మూసాపేట సర్కిల్ ఉప కమిషనర్ రమేష్ మరియు కూకట్ పల్లి సర్కిల్ ఉప కమిషనర్ కృష్ణయ్య ఎస్. డబ్ల్యు.ఎం ఉప కమిషనర్ మోహన్ రెడ్డి పాల్గొనడం జరిగింది ఈ ర్యాలీ కూకట్పల్లి జోనల్ కార్యాలయం నుండి బయలుదేరి వివిధ కాలనీలలో దోమల నివారణ వాటి నుంచి వచ్చే వ్యాధులు పై ప్రజలకు అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ ఏ.ఈ నగేష్ తిప్పర్తి, ఈ.ఎఫ్.ఏ లు మహేందర్ రెడ్డి ఉదయ్ కుమార్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళపై అత్యాచారం, హత్య

కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్. - ఏసిపి శ్రీనివాస్ రావు.



**కూకట్ పల్లి, ఏప్రిల్ 25(వార్తాప్రభ):** మహిళ పై దారుణంగా అత్యాచారం చేసి హత్య చేసిన సంఘటనలో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు కూకట్ పల్లి డివిజన్ ఏసిపి ఏ.శ్రీనివాసరావు మీడియా సమావేశం లో తెలిపారు. వివరాల్లోకి వెళితే కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధి వై జంక్షన్ ప్రాంతంలోని షాపింగ్ కాంప్లెక్స్ లోని షెటర్ ముందు గుర్తు తెలియని మహిళ (45) పై ఇద్దరు యువకులు అర్ధరాత్రి చిత్తు కాగితాలు ఏరుకునే మహిళపై అత్యాచారం చేసి దారుణంగా హత్య చేసిన సంగారెడ్డికి చెందిన ఇద్దరు యువకులను కూకట్పల్లి పోలీసులు అరెస్టు చేశారు. సంగారెడ్డి జిల్లాకు చెందిన ఇద్దరు యువకులు సంగారెడ్డి పట్టణంలో ఓ బార్ షాపులో పనిచేస్తూ ఆరోజు అర్ధరాత్రి వరకు బార్ షాపులో పనిచేసిన నితిన్ కుమార్ దేవ్, రాహుల్ సాహు అనే యువకులు అర్ధరాత్రి వరకు పనిచేసిన అనంతరం మద్యం తాగి మద్యం మత్తులో సంగారెడ్డి నుండి కూకట్పల్లి వై జంక్షన్ వరకు లాంగ్ డ్రైవ్ రావడంతో కూకట్పల్లి వై జంక్షన్ ప్రాంతంలో చిత్తు కాగితాలు ఏరుకునే మహిళ కనిపించడంతో ఇద్దరు నిందితులు కలిసి ఆమెపై అత్యాచారం చేసి అనంతరం హత్య చేయడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. తెల్లవారుజామున సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తూ ఇద్దరు యువకులు ఆ రాత్రి బైక్ పై వచ్చి అగత్యానికి పాల్పడినట్లు సీసీటీవీ ఫుటేజ్ లభ్యం కావడంతో ఇద్దరు యువకులను సంగారెడ్డిలో అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా బాలానగర్ జోన్ డిసిపి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కూకట్పల్లి ఏసిపి కె శ్రీనివాసరావు పర్యవేక్షణలో కూకట్పల్లి ఇన్స్పెక్టర్ కృష్ణమోహన్ తోపాటు డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకన్న, సబ్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, క్రైమ్ సబ్ ఇన్స్పెక్టర్ తో పాటు కానిస్టేబుల్ తదితరులు కేసును చేదించారు. ఈ కేసును త్వరగా చేదించిన క్రైమ్ సిబ్బందికి సిపి చేత రివార్డ్స్ అందజేస్తామని ఏసిపి తెలిపారు.

## ఎంపీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి నామినేషన్ దాఖలలో కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 25 (వార్తాప్రభ):** రాజేంద్రనగర్ తహశీల్దార్ కార్యాలయంలో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ జి.రంజిత్ రెడ్డి దాఖలు చేసిన నామినేషన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,తెలంగాణ టిఎంఆర్ఈఐఎస్ అధ్యక్షులు ఫాయీమ్ తో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి గెలుపు తథ్యం

ఏకతాటిపైకి ఏడుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎం.ఎల్.సి.లు,కార్పొరేటర్లు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 25(వార్తాప్రభ):** ఎల్బీనగర్ నుంచి మెట్రో రైల్లో ప్రయాణం, కూకట్ పల్లి లో విలేకరుల సమావేశంలో బి ఆర్ ఎస్ క్యాడర్లో నూతనోత్సాహం. మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం పరిధిలోని ఆరుగురు ఎమ్మెల్యేలు మాజీమంత్రి చామకూర మల్లారెడ్డి మొదలుకొని ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు , సుధీర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి కేపి వివేకానందగౌడ్, ఎంఎల్సీలు జిల్లా అధ్యక్షుడు శంభీపూర్ రాజు, దయానంద్ , కంటోన్మెంట్ బి ఆర్ఎస్ అభ్యర్థిని నివేదిత తో పాటు కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని 9 మంది బి ఆర్ ఎస్ కార్పొరేటర్లు, ముఖ్యనాయకులు ఏకతాటిపైకి వచ్చి మల్కాజిగిరి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని దిమా వ్యక్తం చేసారు.ఎల్బీ నగర్ నుంచి మెట్రో రైలులో కూకట్పల్లి వరకు ప్రయాణించి విలేకరుల సమావేశంలో తమ ఐక్యతను ప్రదర్శించారు.మల్కాజ్గిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు తథ్యమని అందరూ కష్టపడి పనిచేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ఈ సందర్భంగా ప్రకటించారు.

## కాంగ్రెస్ కు సిటీ కాంగ్రెస్ మైనార్టీ సెల్ చైర్మన్ షేక్ ఖాజా మొహిద్దీన్ రాజీనామా

త్వరలో వైయస్సార్ పార్టీలో చేరనున్న ఖాజా మొహిద్దీన్




**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 25 : (వార్తా ప్రభ ప్రతినిధి)** కాంగ్రెస్ పార్టీకి విజయవాడ సిటీ కాంగ్రెస్ మైనార్టీ సెల్ చైర్మన్ షేక్ ఖాజా మొహిద్దీన్ రాజీనామా చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మెంబర్ పదవికి కూడా ఆయన రాజీనామా చేశారు. గురువారం పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి పేరిట రాజీనామా లేఖ రాసి కాంగ్రెస్ కార్యాలయం ఆంధ్ర రత్న భవన్లో ఆయన అందజేశారు. ఈ సందర్భంగా లంబాడి పేట వద్ద ఉన్న తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఖాజా మొహిద్దీన్ మాట్లాడుతూ గత 10 యేళ్లుగా కాంగ్రెస్ పార్టీలో తాము కష్టపడి పనిచేస్తూ పార్టీని తమ భుజాలపై మోస్తూ వస్తున్నామన్నారు. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పిస్తామని గతంలో కాంగ్రెస్ నాయకత్వం హామీ ఇచ్చిందని అన్నారు. అయితే పొత్తుల నెపంతో ఈ సీటు ను తనకు కాకుండా సిపిఐ వారికి ఇచ్చి తనను అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తన సతీమణి కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ గా పోటీ చేసినప్పుడు పార్టీ కోసం ఎంతో ఖర్చు పెట్టి ఆర్థికంగా నష్టపోవడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్లను పట్టించుకోకపోవడం వల్లే పార్టీకి రాజీనామా చేసినట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల నాయకత్వంలో పార్టీ పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని విమర్శించారు. ప్రస్తుత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపడుతుందన్న నమ్మకం లేదన్నారు. సీఎం జగనన్న ప్రజాసంక్షేమ విధానాలను, పరిపాలన దక్షతను గుర్తించి త్వరలోనే వైయస్సార్ పార్టీలో చేరనునట్లు ఆయన చెప్పారు. విజయవాడ ఎంపీగా కేశినేని నాని, పశ్చిమ ఎమ్మెల్యేగా ఆసిఫ్ ను గెలిపించుకుంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పలువురు మొహిద్దీన్ అభిమానులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE
PRINCIPAL JUNIOR CIVIL JUDGE
AT VIJAYAWADA
O.S. No. 97/2020
Between :-
Pyloor Sivarama Krishna,
Son of Rama Swamy, Hindu,
Aged About 50 Years,
Resident of 43-130-4,
Sundaraiah Road,
Ajit Singh Nagar, Vijayawada.
... Petitioner/Plaintiff
AND
Coimbatore Padma, W/o. M.S. Parameswaran, Housewife,
Residing at Plot No. 404,
Vth Floor, Fancy Green Apartments, Babu Sub Palaya,
Bangalore, Karnataka-560043.
2. Coimbatore Ganesh, Hindu,
Aged About 60 Years,
Private Employee,
Residing at F-2, Block-45,
Main Road, Lakshmipuram,
Guntur.
3. Coimbatore Balasubrahmanyam,
Hindu, Aged About 62 Years,
Working as Temple Priest,
2nd Lane, Sai Balaji Nagar,
Narasaraopet-522601.
... Respondents/Defendants
In the above Suit Summons are not serving to the Respondents/ Defendants and they are not taking Summons since many Adjournments and the case was posted to 03-05-2024 for appearance of the Respondents/ Defendants, hence all the Respondent/Defendants must attend before Principal Junior Civil Judge, Vijayawada at 10-30 A.M. Personally or through their Counsel elsewhere, all the Defendants remains exparte.
(By Order of the Hon'ble Court)
T.V. Dasaradha Ramesh
Advocate
Payakapuram, Vijayawada-15,
Ph. 9966096999.
23-4-2024

## ఐటీ దాడులు.. రూ.16 కోట్ల నగదు, బంగారం సీజ్

**కర్ణాటక:** ఎన్నికల్లో పంపిణీకి డబ్బును నిల్వ చేశారని తెలిసి ఐటీ అధికారులు దాడులు నిర్వహించి గత రెండు రోజుల్లో రూ.16 కోట్ల సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 22 కిలోల బంగారం, రూ.1.33 కోట్ల నగదు ఉన్నాయి. బెంగళూరు దక్షిణ లోక్‌సభ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో దాడులు నిర్వహించిన ఐటీ అధికారులు శంకరపురలో రూ.3.10 కోట్లకు పైగా విలువచేసే 4 కిలోల 400 గ్రాముల బంగారు నగలు, జయనగర మూడోబ్లాక్‌లో రూ.5.33 కోట్ల విలువచేసే 7 కిలోల 598 గ్రాముల బంగారు నగలను పట్టుకున్నారు. చామరాజపేటెలోని సారస్వత్ బ్యాంక్ వద్ద రూ.84.31 లక్షల విలువచేసే కిలో 200 గ్రాముల బంగారం, మాతా ృశారదాదేవి రోడ్డులో రూ.3.14 లక్షలు విలువచేసే వజ్రాలు, జయనగరలో రూ.6.40 కోటి విలువచేసే 202 క్యారెట్ల వజ్రం స్వాదీనం చేసుకున్నారు. బసవనగుడి పోస్టాఫీస్ దగ్గర రూ.18 లక్షల నగదు, శంకరపురం మూడోక్రాస్‌లో రూ.55 లక్షల నగదు, మాతా శారాదా దేవి రోడ్డు వద్ద రూ.16 లక్షలు, వీవీ.పురం వాణివిలాస్ రోడ్డు వద్ద రూ.37 లక్షల నగదు తదితరాలను సీజ్ చేశారు.

## వికాస్ టాపర్లకు నాటి గురువు నేటి ఏసిపి అభినందన!!

టాప్ స్కోర్ "లైఫ్ సక్సెస్"కి బెస్ట్ స్టెప్స్ రమేష్, గోదావరిఖని ఏసిపి





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)** కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల టాపర్లకు నాటి గురువు నేటి ఏసిపి అభినందన తెలిపారు. బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రభంజనం సృష్టించిన మొదటి, ద్వితీయ సంవత్సరము టాపర్లను ఏసీపీ కార్యాలయంకు ఆహ్వానించి విద్యార్థులకు అభినందనలు తెలిపారు ఏసిపి రమేష్. టాప్ స్కోర్ "లైఫ్ సక్సెస్"కి బెస్ట్ స్టెప్స్ అని తెలిపారు. కష్టపడి ఉజ్వల భవిష్యత్తును సాధించాలి అని సూచించారు. చదువు ద్వారానే ఫ్యూచర్ ఉంటుందని, సమాజ సేవ చేసే అవకాశం లభిస్తుంది అని తెలిపారు. చదువు నేర్పించే గురువుల మాట వింటూ బ్యూటిఫుల్ లైఫ్ సొంతం చేసుకోవాలని అన్నారు. విద్యార్థుల కోసం శ్రమించిన కళాశాల డైరెక్టర్ నాగండ్ల జమున రవికుమార్, ప్రిన్సిపాల్ వెంకన్న, లెక్చరర్లు, తదితరులను ఏసిపి ఈ సందర్భంగా అభినందించారు.

## ముగిసిన నామినేషన్ల ప్రక్రియ గడువు

■ చివరి రోజు 16 మంది అభ్యర్థులు ■ 32 నామినేషన్లు దాఖలు

**రాజన్న సిరిసిల్ల , ఏప్రిల్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కరీంనగర్ పార్లమెంట్ నామినేషన్ల ప్రక్రియ గడువు గురువారం మూడు గంటలకు ముగిసింది. ఈరోజు 16 మంది అభ్యర్థులు 32 నామినేషన్లను దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అభ్యర్థుల నుంచి నామినేషన్ పత్రాలను స్వీకరించారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి గురువారం వరకు 52 మంది అభ్యర్థులు 94 నామినేషన్లను దాఖలు చేశారు. గురువారం 16 మంది నామినేషన్లను వేశారు. శుక్రవారం నామినేషన్లను పరిశీలించనున్నారు.

# ఎడిటోరియల్

## వైసీపీ టీడీపీల మధ్య హెూరా హెూరీ పోరు !

ఏపీలో ఎవరిది అధికారం అంటే ఇంకా తెలియడం లేదు. ట్రెండ్ అన్నది అసలు ఆనవాళ్ళకు కూడా చిక్కడం లేదు. అసలు జనాల మనసులో ఏముందో కూడా అంతూ పొంతూ అందడం లేదు. అంతా గుంభనంగా ఉంటున్నారు. మరి రోడ్ల మీదకు వస్తున్న వారు ఎవరూ అంటే ఆయా పార్టీలకు చెందిన వారు అనే అంటున్నారు. అలాగే సభలకు తెస్తున్న జనాలు తోలుకుని వస్తున్న జనాలు అన్నది కూడా బహిరంగ రహస్యమే. వారు అన్ని సభలలో కనిపిస్తారు. ఎవరు అయినా తమకు ముట్టచెప్పాల్సింది చెబితే అక్కడ కనిపిస్తారు. వారికి అది ఆదాయం ఉపాధిగా ఉంది. ఇక ఓట్లేసే జనాలు ఎక్కడ ఉన్నారు అంటే ఇంట్లోనే ఉన్నారు. నూటికి ఎనభై శాతం ఓటర్లు ఈ రోజుకీ మౌనంగానే ఉన్నారు. ఏపీలో జరుగుతున్న ఎన్నికల తంతుని జాగ్రత్తగా గమనిస్తున్నారు. అందరి మాటలు వింటున్నారు అందరి స్పీచులూ ఆలకిస్తున్నారు. అందరి హామీలను పరిశీలిస్తున్నారు. అయినా నోరు విప్పడంలేదు. పోలింగ్ బూతుల వద్ద ఎండలో సైతం గంటల తరబడి నిలబడి ఓటేసే జనాలు అయితే పెదవి విప్పి చెప్పడంలేదు. అంటే తీర్పు ఇంకా మదిలోనే పదిలంగా ఉంది అన్న మాట. మరి మేమే గెలుస్తున్నామని ఎవరైనా జబ్బలు చరచుకున్నా వచ్చేది మా ప్రభుత్వమే అని ధీమాగా చెప్పినా అంతా వారి ఆత్మ తృప్తి కోసమే తప్ప మరేమీ కాదు అనే అంటున్నారు. క్యాడర్ లో జోష్ పెంచేందుకే ఈ తరహా మాటలు అని అంటున్నారు. నిజానికి చూస్తే ఏపీలో ఈసారి ఎన్నికల్లో ఏ రకమైన ట్రెండూ కనిపించడం లేదు. పోలింగ్ కి కచ్చితంగా మరో 17 రోజులు మాత్రమే ఉన్న వేళ ఓటరు ఏమీ చెప్పడం లేదు. దాంతో బయటకు ఎంతలా డాబు కబుర్లు చెప్పినప్పటికీ ప్రధాన రాజకీయ పార్టీలలో గుండెలలో రైళ్లే పరిగెడుతున్నాయి. ఏమవుతుంది జాతకం అని మథన పడడంతో సరిపోతోంది అని అంటున్నారు. ఏపీలో ఈసారి ఎన్నికలు చాలా కీలకంగా చెప్పుకోవాలి. ఎలా అంటే విభజన ఏపీలో ఒకసారి టీడీపీకి జనాలు అవకాశం ఇచ్చారు. అపుడు చంద్రబాబు అనుభవం చూసారు, ఓట్లేశారు. ఆ తరువాత 2019లో జగన్ యువకుడు అని సరికొత్తగా పాలిస్తారు అని ఆయనకూ ఒక చాన్స్ ఇచ్చారు ఇపుడు 2024లో చూస్తే ఈ ఇద్దరే ప్రధాన ప్రత్యర్థులుగా జనం ముందుకు వస్తున్నారు. జనాలకు వేరే ఆప్షన్ లేదు అన్నది ఈ ఎన్నికలలో కనిపించే ఒక తీరని లోటు. అందుకే కూడా జనాభిప్రాయం బయటపడడం లేదు అని అంటున్నారు ఒక విద్యార్థిని టఫ్ క్వశ్చన్ వచ్చినపుడు చాలా సేపు ఆలోచించి జవాబు కోసం బుర్రగోక్కుంటాడు. ఏపీలో ఓటర్ల పరిస్థితి అచ్చం అలాంటిదే ఏపీలో టీడీపీకి కొన్ని ప్లస్సులు ఉన్నాయి. కొన్ని మైనస్సులు ఉన్నాయి. అలాగే వైసీపీ కి ప్లస్సులు ఉన్నాయి మైనస్సులు ఉన్నాయి. ఏపీలో చంద్రబాబునా జగన్ నా ఎవరిని మళ్లీ అధికారంలోకి తీసుకుని రావాలన్న దాని మీద ఓటరు ఎక్కువ సమయం ఆలోచిస్తున్నారు అని అంటున్నారు. ఈ ఇద్దరిలో ఎవరి వల్ల మరో అయిదేళ్లలో ఏపీకి మేలు జరుగుతుంది. అలాగే సంక్షేమం అభివృద్ధి ఈ రెండూ కూడా ఎవరి వల్ల సాధ్యపడతాయి అని కూడా ఓటరు ఆలోచిస్తున్న నేపథ్యం ఉంది. చంద్రబాబు అభివృద్ధి విషయంలో మార్కులు సంపాదిస్తే జగన్ సంక్షేమం విషయంలో మార్కులు సాదించారు. ఇక్కడ ఇద్దరికీ మరో వైపు మైనస్ ఉంది. ఇక ఏపీలో సంక్షేమానికి ఇద్దరూ తెర తీస్తున్నారు. ఏపీ అప్పుల కుప్పగా ఉన్న నేపథ్యంలో తట్టుకోగలదా అని పట్టణ వాసులు ఆలోచిస్తున్నారు. పల్లె వాసులు మాత్రం తమ అవసరాలకు పథకాలు అవసరం అన్న భావనలో ఉన్నారు. మరో వైపు ఏపీలో పేరుకుపోయిన సమస్యలు అనేకం ఉన్నాయి. విభజన కష్టాలు తీరలేదు. రాజధాని పోలవరం వంటివి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంది. దాంతో పాటు ఏపీ ప్రగతి అన్నది మరో ప్రధాన సమస్యగా ఉంది. కేంద్రం నుంచి రెండు ప్రభుత్వాలకు సహాయం పెద్దగా అందలేదు. దాంతో టీడీపీ కూటమిలో బీజేపీ ఉన్నా పెద్దగా సానుకూలత అయితే ఉండదు అనే అంటున్నారు. మరో వైపు చూస్తే గత ఎన్నికల్లో దాదాపుగా యాభై శాతం ఓటు షేర్ తెచ్చుకున్న వైసీపీకి ఈసారి ఎట్టి పరిస్థితుల్లోనూ 40 శాతం ఓటు షేర్ ఉంటుందని అంటున్నారు. టీడీపీకి అంతే ఓటు షేర్ ఉంది. దాంతో మిగిలిన ఇరవై శాతం ఓటు షేర్ ఎవరి వైపు టర్న్ అయితే వారిదే అధికారం. దాంతో ఈసారి ఏపీలో హెూరా హెూరీ పోరు తప్పదని అంటున్నారు. ఢీ అంటే ఢీ అన్నట్లుగా ఫలితాలు ఉంటాయని కూడా చెబుతున్నారు. ఎవరికీ ఏకపక్షంగా తీర్పు ఉండే చాన్స్ అయితే ఉండదని అంటున్నారు.

## జగనాసుర రక్త చరిత్ర

ఒక్క రోజు కూడా రాష్ట్రంలో ఉండటానికి వీలులేదు

జగన్ ఐదేళ్ల పాలన అవినీతి, అక్రమాలపై ఛార్జ్ షీట్ విడుదల



**మంగళగిరి ఏప్రిల్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి):** అరాచక పాలన అంతం మా కూటమి పంతం అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, జనసేన ప్రధాన కార్యదర్శి శివశంకర్, బీజేపీ రాష్ట్ర ఎన్నికల సమన్వయ కర్త పేరాలశేఖర్ రావు, టీడీపీ కార్యాలయ ప్రధాన కార్యదర్శి అశోక్ బాబు, బిజేపీ అధికార ప్రతినిధి లంకా దినకర్, జనసేన అధికార ప్రతినిధి పి.గౌతమ్ అన్నారు. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ జగన్ రెడ్డి తన అధికారాన్ని కొనసాగించాలని, మరోసారి రాష్ట్ర ప్రజలను మభ్య పెట్టాలని రాష్ట్ర ప్రజలను భ్రమలోకి తీసుకోవాలని. ఒక్కఛాన్స్ అంటూ అబద్ధాలు చెప్పి, అసృతాలు, అసాధ్యపు వాగ్దానాలతో ఎలా అధికారంలో వచ్చాడో మరలా రేపు మరో అబద్దపు మేని ఫెస్టోను విడుదల చేయడానికి జగన్ రెడ్డి సిద్ధం అయ్యాడు. ఎన్ని మాయ మాటలు చెప్పినా ఎన్ని అబద్దాలు చెప్పినా జనం జగన్ రెడ్డి ప్రభుత్వానికి చరమగీతం పాడటానికి సిద్ధంగా ఉన్నారు. వైసీపీ మేని ఫెస్టో అంతా బూటకం జగన్ రెడ్డి అంటేనే ఒక అబద్దాల కోరు. జగన్ రెడ్డి ముందు పుట్టి తరువాత అబ్ధం పుట్టింది. అబద్ధం చెప్పడంలో అంతటి ఘనుడు జగన్ రెడ్డి. మద్యపాన నిషేదం చేసిన తరువాతే ఓటు అడుగుతానన్న జగన్ మద్యపాన నిషేదం చేశారా . మీరు అమ్మిన చవకబారు మద్యానికి వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది తెలుగు మహిళలలపుస్తెలు తెగాయి. వారంలో సీపీస్ రద్దు చేస్తామని చెప్పారు. ఏటా ఐదు లక్షల ఇళ్లు కడతానని చెప్పారు. మరి 99% ఎప్పుడు అమలు చేశారు. అరాచక పాలన అంతం మా కూటమి పతంతం. జగనాసుర రక్త చరిత్ర పాలన ఇక ఒక్క రోజు కూడా ఉండటానికి లేదు. స్టేట్ టెర్రరిజాన్ని ప్రోత్సహించిన ఘనాపాటి జగన్ రెడ్డి. జగన్ రెడ్డిపాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. రాజ్యాంగం ఎగతాలి చేయబడింది. అందుకే జగన్ రెడ్డి మేని ఫెస్టో కంటే ముందే కూటమి ఛార్జ్ షీట్ రిలీజ్ చేస్తున్నాం. పనికిమాలిన ఛీప్ మినిస్టర్. అబద్దాల కోరు చీఫ్ రేపు మళ్లీ అబద్దాల మేని ఫెస్టోతో ముందుకు వస్తున్నాడు. అరాచక పాలన అంతం కూటమి పంతం. 98శాతం మేని ఫెస్టో అమలు చేసి మీ ముందుకు వస్తున్నానని జగన్ రెడ్డి అబద్దాల పర్వానికి తెరతీశాడు. గత ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ ఇస్తే ఎంతో అద్భుతం సృష్టిస్తానని చెప్పిన దానికే నేడు ప్రజలు అనుభవిస్తున్నారు. మళ్లీ ఇంకోసారి ఆ అబద్దాల ట్రాప్ లో ఏపీ ప్రజలు పడకూడదనే నేడు కూటమి ప్రజలు ఛార్జ్ షీట్ ను విడుదల చేశారు. జగన్ పాలనలో స్వేచ్ఛ పూర్తిగా నశించింది. సమానవత్వం దహించింది. రాజ్యంగ ఉల్లంఘన, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసిన ప్రభుత్వం జగన్ రెడ్డిది. 130 సార్లు బటన్ నొక్కాను 2లక్షల 75 కోట్లు మీ ఖాతాలో వేశానని చెప్పి సుమారు 13 లక్షల కోట్లు అప్పు చేసి ఒక్క వ్యక్తిపై 3 లక్షల అప్పు భారం మోపాడు. ల్యాండ్, శ్యాండ్, మైన్ అంతా దోపిడీకి గురైంది.

## టీచర్లకు సంక్షేమం కోసం నిత్యం అండగా ఉంటా సుజనా చౌదరి

- శ్రీగౌతమ్ స్కూలు పదోతరగతి టాప్ ర్యాంకర్స్ ఇద్దరి పై చదువుల బాధ్యత నాదే...
- భరోసా ఇచ్చిన ఎన్డీయే కూటమి పశ్చిమ బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి హామీ



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి )** నియోజక వర్గంలోని టీచర్లు అందరికీ అండగా నిలబడతానని విజయవాడ పశ్చిమ బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి హామీ ఇచ్చారు. భవిష్యత్ తరాల కోసం విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తానని అన్నారు. ప్రచారంలో భాగంగా చిట్టినగర్ గౌతమ్ విద్యా సంస్థలను గురువారం సుజనా సందర్శించారు. సుజనాకు గౌతమ్ విద్యాసంస్థల డైరెక్టర్ లయన్ ఎన్ సూర్యారావు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టీచర్ల సమస్యలను సుజనా తెలుసుకుని సలహాలు సూచనలు స్వీకరించారు. నియోజకవర్గ టీచర్లందరికి అండగా నిలబడతానని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు అందిపుచ్చుకుంటేనే ఉన్నత స్థానానికి ఎదిగే అవకాశం ఉంటుందని అన్నారు. భవిష్యత్ తరాల కోసం డిజిటల్ విద్యను ప్రోత్సహించి విద్యా వ్యవస్థలో మార్పునకు కృషి చేస్తానన్నారు. ఇటీవల పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులైన గీతాంజలి, తేజ కుమార్ ను సుజనా అభినందించారు. వారి ఉన్నత విద్యకు సహకారిస్తానని హామీ ఇచ్చారు. వైసీపీ పాలనలో విద్యారంగంతో పాటు అన్ని రంగాలు విఫలమయ్యాయని దుయ్యబట్టారు. టీచర్ల సంక్షేమం కోసం భవిష్యత్ తరాల ఉన్నతి కోసం ఎన్డీఏ కూటమిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సుజనా చౌదరి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా ఉంటూనే సొంత ట్రస్టు ద్వారా వేల మంది విద్యార్థులకు సుజనా ప్రత్యక్ష, పరోక్ష సహకారం అందించి వారి ఉన్నత భవిష్యత్తు కోసం పాటుపడ్డారని టీడీపీ సీనియర్ నేత నాగుల్ మీరా అన్నారు. సుజనాలాంటి నేతను పశ్చిమ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. టీచర్ల సమస్యలను పరిష్కరిస్తూ విద్యార్థుల భవిష్యత్తు కోసం తోడ్పాటునందిస్తామన్న సుజనాకే తమ మద్దతు ఉంటుందని లయన్ ఎన్ సూర్యారావు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పైలా సోమి నాయుడు, జనసేన నాయకులు బాడిత శంకర్, టీడీపీ డివిజన్ అధ్యక్షులు నాగోతి రామారావు, లయన్ ఉపేంద్ర, బీ ఎస్ కే పట్నాయక్, బెవర జోగేశ్వరరావు, టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జిల్లా ట్రైజరీ కార్యాలయంలో ఏసీబీ దాడులు!!!



**మచిలీపట్నం ఏప్రిల్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం గురువారం జిల్లా ఖజానా కార్యాలయం పై అవినీతి నిరోధశాఖ దాడులు చేశారు. 10 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులు జూనియర్ అకౌంటెంట్ ప్రసాద్ పట్టుబడ్డారు. మచిలీపట్నం మున్సిపాలిటీ డ్రైవర్ గా ఉద్యోగం చేస్తూ అమీర్ అనే వ్యక్తి ఇటీవల మరణించటం తో భార్యకు ఉద్యోగం ఇచ్చారు. గత మూడునెలల జీతం మంజూరు చేయటకు పదివేల రూపాయలు లంచం ఇవ్వాలని అలానే గతంలో తన భర్తకు సంబంధించిన బిల్లులు క్లియర్ చేయాలంటే డబ్బులు ఇవ్వాలని అకౌంటెంట్ ప్రసాద్ డిమాండ్ చేయటంతో బాధితులు ఏసీబీ అధికారులను ఆశ్రయించింది. ఏసీబీ అధికారులు చాకచక్యంగా లంచం తీసుకున్న ప్రసాద్ పట్టుకున్నారు. కేసు నమోదు చేశారు. లంచం తీసుకుంటూ ఎకౌంటెంట్ ఏసీబీ అధికారులకు పట్టు పట్టడం ఇది రెండోసారి. ఈ దాడి లో అవినీతి నిరోధక శాఖ ఎఎస్పీ స్నేహిత, డిఎస్పి సత్యానంద్ తదితరులు పాల్గొన్నారు

## రామా బాడీ బిల్డర్స్ వారి సహకారంతో హరివిల్లు ఫౌండేషన్ వారిచే మజ్జిగ పంపిణీ

### రామా బాడీ బిల్డర్స్ కూనపరెడ్డి బ్రదర్స్ సేవలు అభినందనీయం



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఈ వేసవి ప్రారంభం నుండి ఇప్పటివరకూ నగరంలోని వివిధ ప్రాంతాలలో ప్రతి ఆదివారం మజ్జిగ పంపిణీ సేవను చేపట్టిన హరివిల్లు ఫౌండేషన్ , జె.ఆర్.డి. టాటా ఇండస్ట్రియల్ ఎస్టేట్ లోని రామా బాడీ బిల్డర్స్ వారి సహకారంతో ఆటోనగర్ లోని యు.సి.టీ సెంటర్ కూడలి వద్ద గురువారం మధ్యాహ్నం 2 గంటలపాటూగా పాదచారులకు, వాహనచోదకులకు, కార్మికులకు చల్లటి మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆటోనగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఫౌండేషన్ సభ్యుడు కూనపురెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ.... తమ హరివిల్లు ఫౌండేషన్ వారు గత మూడు వారాలుగా చేస్తున్న మజ్జిగ పంపిణీ సేవను ప్రత్యక్షంగా చూసి తమ రామా బాడీ బిల్డర్స్ యజమానులైన కూనపురెడ్డి బ్రదర్స్ తరపున ఆటోనగర్ కి నిత్యం రాకపోకలు సాగించే వివిధ వర్గాల ప్రజలకు తమవంతుగా వేసవిలో ఇలా మజ్జిగ పంపిణీ చేయాలని ముందుకువచ్చామని, అలాగే హరివిల్లు తమ ఫౌండేషన్ సభ్యులు వేసవికాలం ప్రారంభం నుండీ ఎండ వేడిని సైతం లెక్కచేయక విజయవాడ నగరంలో వివిధ ప్రాంతాలలో దాహార్తులకు మజ్జిగ పంపిణీ చేస్తుండడం అభినందనీయమన్నారు కూనపురెడ్డి బ్రదర్స్ లో ఒకరైన కూనపురెడ్డి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తమకు జీవనోపాధి కల్పిస్తున్న ఈ ప్రాంతంలో ఒక మంచి కార్యక్రమం చేయాలని భావించి హరివిల్లు ఫౌండేషన్ వారు చేస్తున్న మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని తాము ప్రత్యక్షంగా చూసి, వారిచే తమ ప్రాంతంలో కూడా మజ్జిగ పంపిణీ చేయించాలని భావించి ఈరోజు ఇక్కడ పంపిణీ ఏర్పాటు చేశామని తమ కోరికమేరకు ఫౌండేషన్ సభ్యులు ఆటోనగర్ లో కూడా మజ్జిగ పంపిణీ చేస్తున్నందుకు వారికి ధన్యవాదాలు తెలియచేసారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రధాన కార్యదర్శి అయిన డాక్టర్ శరత్ కుమార్ మాట్లాడుతూ..... ఈరోజుల్లో చాలామంది తాము కూడా పదిమందికీ ఉపయోగపడే సేవ చెయ్యాలనే కోరిక ఉన్నా అందుకు తగ్గ సమయం, ప్రణాళిక లేకపోవడం వల్ల చేయలేకపోతున్నారని, కూనపురెడ్డి బ్రదర్స్ అటువంటి సేవాభావంతో దాతలుగా ముందుకువచ్చి ఈరోజు ఇక్కడ తమ ఫౌండేషన్ చే మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేయించడం తమకు సంతోషం కలుగజేస్తుంది అని, ఇటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని మరికొంతమంది దాతలు ముందుకువస్తే విజయవాడ పరిధిలోని ఏ ప్రాంతంలో అయినా సేవలను అందించడానికి తమ సభ్యులందరూ సిద్ధంగా ఉంటారని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కూనపురెడ్డి రాము, కె. మణికంఠ, పల్లా మహేష్, ఫౌండేషన్ సభ్యులు ఎమ్. బాలసూర్యనారాయణ, శ్రీమతి శ్రీదేవి, శ్రీమతి కిరణ్మయి, దాసరి వెంకటేష్, ఎమ్ వి ఎస్ ఎన్ ప్రసాద్, అశోక్ తదితరులు పాల్గొని తమ సేవలనందించారు.

## సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ఏజెండా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు నోబుల్.

### వెంకటాపురం, గొల్లగూడెం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బొడ్డు నోబుల్.



**కలిదిండి ఏప్రిల్ 25 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం, కలిదిండి మండలం, వెంకటాపురం, గొల్లగూడెం గ్రామాలలో గడప, గడపకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కైకలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు నోబుల్, వెంకటాపురం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి బొడ్డు నోబుల్ మాట్లాడుతూ, కైకలూరు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, అభివృద్ధి, సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణ కాంగ్రెస్ పార్టీ ఎజెండా అని, అన్ని మతాలను, అన్ని కులాలను, గౌరవించే పార్టీ ఏదైనా ఉంది అంటే అది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని అన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీకి, హస్తం గుర్తుకు ఓటు వేసి బొడ్డు నోబుల్ అనే నన్ను కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, అలాగే కాంగ్రెస్ పార్టీ ఏలూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కావూరి లావణ్య కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. నేను మీ అందరికీ ఎప్పుడు అందుబాటులో ఉంటానని బొడ్డు నోబుల్ అన్నారు. ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వెంకటాపురం, గొల్లగూడెం గ్రామస్తులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.



## వైసీపీ లో చేరిన టిడిపి నాయకులు



**చేజర్ల ఏప్రిల్ 25 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన చేజర్ల గ్రామపంచాయతీ మజార గ్రామమైన చేజర్ల కండ్రిగ గ్రామంలో చేజర్ల టిడిపికి చెందిన బొగ్గల వెంకట్ రెడ్డి బొగ్గల రమణారెడ్డి బొగ్గల వసంతమ్మ గెజ్జల ఓబులమ్మ తో పాటు చేజర్ల అరుంధతి వాడకు చెందిన మందా ఆదాము గంగపట్ల ఆంజనేయులు చెరుకురు పెంచలయ్య తదితరులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి గురువారం కండువా వేసి పార్టీలోని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి యనమదల సర్పంచ్ నోటి సుందర్ రామిరెడ్డి చేజర్ల సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు నోటి తిరుపతిరెడ్డి ఆత్మకూరు వీరస్వామి ఆత్మకూరు అనురా ఆత్మకూరు పోలయ్య ఉన్నారు.

## వైభవంగా శ్రీ కోదండ రాముడి ఏకాంత సేవ



**అనుమసముద్రం పేట ఏప్రిల్ 25 (వార్తాప్రభ)** మండలంలోని హసనాపురం గ్రామంలో వెలసి యున్న శ్రీ కోదండ రామ స్వామి దేవస్థానం నందు బ్రహ్మోత్సవాలులో భాగంగా చివరి రోజు ఏకాంత సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డిలు ఉభయ కర్తలు ఏర్పడి వారి ఆద్వర్యంలో పూజా కార్యక్రమములు మరియు స్వామి వారి ఊయల సేవ వైభవంగా జరిగినది. మహిళలు భక్తి గీతాలు ఆలపించారు. అలాగే ఇందులో ఆ గ్రామ రెడ్డిలు ఉభయ కర్తలు గ్రామ ప్రజలు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఏకాంతసేవ కార్యక్రమమును విజయవంతం చేయడం జరిగినది. భక్తులు శ్రీ కోదండ రామయ్యను దర్శించుకుని భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా పూజారి విజయ్ కుమార్ మంత్రాలతో శ్రీ కోదండ రాముడు ప్రత్యేక అలంకరణలో గ్రామ ప్రజలందరికి దర్శనమిచ్చాడు.

## 47 వ,డివిజనులో ఎన్డీయే కూటమి పశ్చిమ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముందస్తు విజయోత్సవ సందడి



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి )** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 47వ డివిజన్లో జనసేన బిజెపి టిడిపి ఎన్డీఏ కూటమి అభ్యర్థి అయిన సుజనా చౌదరి ప్రచారం ముందస్తు విజయోత్సవ వేడుకలు సందడిగా జరిగింది. డివిజన్ చాలా వరకు కొండ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు సృజన చౌదరి సమస్యను తెలుసుకుని వాళ్ళ ఇంట్లో కుటుంబ సభ్యుడిగా యోగక్షేమాలు అడిగి ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని నాకు భగవంతుడు చాలా ఇచ్చాడు. నేను జన్మించిన ఈ కృష్ణా జిల్లా వాసులకు సేవ చేసుకునే అవకాశాన్ని ఇవ్వమని కోరారని సుజనా చౌదరి అన్నారు. డివిజన్లో ఉన్న ప్రతి ఒక్క ఇంటిని కలిసి వారికి ఉన్న సమస్యలను తెలుసుకుని వారి ఇంట్లో ఒక పెద్ద కొడుకు లాగా భావించి వారి సమస్యలను తెలియజేశారు. ఈరోజు ప్రచారం డివిజన్లో మంగళహారతులతో మొదలుపెట్టి ప్రచారంలా కాకుండా విజయోత్సవ ర్యాలీ గా జరగడానికి సహకరించిన టిడిపి జనసేన బిజెపి డివిజన్ అధ్యక్షులకు కార్యకర్తలకు హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నా అని సుజనా చౌదరి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు గౌరీ శంకర్ యూత్ పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ధరఖాస్తుచేసు కొనేందుకు ఈనెలాఖరు వరకు గడువు పొడిగించాలి

### పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు తెలంగాణ ప్రభుత్వం మాదిరి ఒక రోజు స్పెషల్ క్యాజువల్ లీవు మంజూరు చేయాలి.

**విజయవాడ పశ్చిమ ,ఏప్రిల్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సాధారణ ఎన్నికలు 2024 సందర్భంగా విధుల్లో పాల్గొనే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ఈనెల 30వ తేదీ వరకు పొడిగించాలని ఏపీజేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పలిశెట్టి దామోదర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఏపీ జేఏసీ అమరావతి తరపున వినతిపత్రం ఎన్నికల కమిషన్కు అందజేశారు. అందుకు సంబంధించి గురువారం పత్రికా ప్రకటన ఏపీజేఏసీ అమరావతి విడుదల చేసింది .పోస్టల్ బ్యాలెట్ పొందేందుకు ఫారం-12 సమర్పించేందుకు ఎన్నికల కమిషన్ ఈనెల 26 వరకు పొడిగించడం పట్ల ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ మరియు ఏపీ జేఏసీ అమరావతి పక్షాన హర్షం వ్యక్తం చేస్తూనే, ఇప్పటికీ కొన్ని జిల్లాలలో ఎన్నికల విధులకు ఉద్యోగులను కేటాయిస్తూ ఉత్తర్వులు ఇస్తున్నందున, ఈ ఫారం-12 సమర్పించేందుకు గడువును ఈనెల 30వ తేదీ వరకు (ఫారం 12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ కు ధరఖాస్తు చేసుకొనేందుకు) మరోక అవకాశం కల్పించాలని, అలాగే పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు వెళ్లే ఉద్యోగులకు తెలంగాణా ప్రభుత్వం వలే స్పెషల్ క్యాజువల్ లీవును (తెలంగాణ ప్రభుత్వం GO Rt No.536, GA(Ele.)Dept dt.23.3.24) మంజూరు చేసేలా తగు చర్యలు తీసుకోవాలని ఈ రోజు గురువారం సచివాలయంలో ఎన్నికల కమిషన్ అడిషనల్ సీఈఓ .యం.యన్.హరీంద్ర ప్రసాదని కలిసి రిప్రజెంటేషన్ ఇచ్చామని దీనిపై వారు స్పందిస్తూ, ఈ విషయాన్ని ఛీఫ్ ఎలక్షన్ కమీషనర్ గారితో కూడా చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపినట్లు ఏపిజేఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జెనరల్ పలిశెట్టి దామోదరరావు,రెవిన్యూసర్వీసెస్ అసోషియేషన్ రాష్ట్రప్రధానకార్యదర్శి కె.రమేష్ కుమార్ గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## మేమంతా సిద్ధం కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ పెద్దలు



**విన్నన్నపేట ఏప్రిల్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గెలుపే లక్ష్యంగా మేమంతా సిద్ధం కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెద్దలు సమావేశం అయ్యారు. వైరి వర్గాల గజకర్ణ గోకర్ణ టక్కు టమార ఎత్తులకు పై ఎత్తులు వేసే లక్ష్యంగా చాప కింద నీరుల పథక రచన చేస్తున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం అందుతుంది.



గన్నవరం తహసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసిన వల్లభనేని వంశీ మోహన్. **–వార్తా ప్రభ, గన్నవరం**

# కులాల మధ్య చిచ్చుపెడుతున్న కూటమిని ఓడించాలి

**■ గత ఏడాది ఎక్కడ ఉన్నావు సుజనా... ■ ఎన్నికల తర్వాత ఎక్కడ ఉంటావు..? ■ ఎన్నికల ముందు వచ్చి పశ్చిమ ప్రజలకు ఆకాశమంత పందిరి వేస్తావా? ■ ఇటువంటి స్వార్థపరులను, అవినీతిపరులను ప్రజలు ఓడించాలి ■ బీజేపీకి వంతపాడుతున్న వైసీపీని గద్దె దించాలి ■ నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే కమ్యూనిస్టులను గెలిపించండి ■ ఇండియా కూటమి సీపీఐ పశ్చిమ అభ్యర్థి జి.కోటేశ్వరరావు పిలుపు**

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రశాంతంగా ఉన్న పశ్చిమ నియోజకవర్గంలో తన స్వార్థ రాజకీయాల కోసం బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఇండియా కూటమి బలపరిచిన సీపీఐ అభ్యర్థి జి కోటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తంచేశారు. కులాల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు పొందాలని ప్రయత్నిస్తున్న బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి అభ్యర్థులను ప్రజలు ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. జి కోటేశ్వరరావు గురువారం 49, 50 డివిజన్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి వీధిలోనూ సీపీఐ అభ్యర్థికి ప్రజలు ఘన స్వాగతం పలికి గతంలో కమ్యూనిస్టు పార్టీ ప్రజాప్రతినిధులు అందించిన సేవలను గుర్తుచేసుకుని మళ్లీ కమ్యూనిస్టులు రావాలనే ఆకాంక్షను బలంగా వ్యక్తంచేస్తున్నారు. ఈ సందర్భంగా జి కోటేశ్వరరావు మాట్లాడుతూ మీడియాతో మాట్లాడుతూ 'బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల్కైన తర్వాత సీటు పొంది ఇక్కడికి వచ్చి కులాలవారీగా మీటింగ్‌లు పెట్టి మీకు ఆకాశమంత పందిరి వేస్తాం.. భూదేవంత పీఠం వేస్తా... అని మభ్యపెడుతున్నారు. కులాల వారీగా, మతాల వారీగా మీటింగ్‌లు పెట్టి ప్రజలను చీల్చి ఓట్లు పొందాలని కుట్రలు చేస్తున్నారు. ఇబ్బడిముబ్బడిగా హామీలు ఇస్తున్నారు. అసలు మీరు గత సంవత్సరం ఎక్కడ ఉన్నారు... అంతకుముందు సంవత్సరం ఎక్కడ ఉన్నారు. రేపు ఎన్నికల తర్వాత ఎక్కడ ఉంటారో సూటిగా సమాధానం చెప్పండి... మీకు విజయవాడ నగరంతో ఏమి సంబంధం లేదు. నేను ఇక్కడే కొత్తపేట పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉంటున్నా... ఈ పక్కనే ఉన్న కేబీఎన్ కాలేజీలో చదువుకున్నా... నేను ఏ ఒక్క బ్యాంకుకు పైసా ఎగ్గొట్టలేదు.. కానీ బ్యాంకులకు రూ. 5,700 కోట్లు ఎగ్గొట్టిన సుజనా చౌదరి ఇవాళ తగుదునమ్మా అంటూ ప్రజల మధ్యకు రావడం సిగ్గుచేటు. ఎన్నికలు అంటే కోట్లు ఉండాలని చెబుతున్నారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి కోట్లు అవసరం లేదు... ప్రజల మద్దతు చాలు అని కమ్యూనిస్టులకు అనేకమార్లు ఇక్కడి జనం పట్టం కట్టారు. ప్రస్తుత ఎన్నికల్లో కేంద్రంలోని బీజేపీ ఒకవైపు... బీజేపీకి వంతపాడుతున్న వైసీపీ మరోవైపు ఉన్నాయి. వారిలో ఎవరు గెలిచినా ఒక్కటే... అందరూ మోడీ నీడలో ఉండేవారే... కాబట్టి కోట్లు ఖర్చు పెట్టి ఓట్లు కొనుగోలు చేయాలనుకునే కోటీశ్వరులు ఒకవైపు... ప్రజల సమస్యలపై స్పందించే కమ్యూనిస్టులు, కమ్యూనిస్టులు మరోవైపు పోటీలో ఉన్నారు. రాష్ట్ర ప్రజలకు పన్నుల భారం లేని, వివక్ష లేని పారదర్శక పాలన కోసం ఇండియా కూటమి బలపరిచిన కమ్యూనిస్టులను గెలిపించాలి..' అని కోటేశ్వరరావు కోరారు. సీపీఎం మాజీ కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం పేదలను నిలువునా మోసం చేసిందని విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే రూపాయికే టిడ్కో ఇళ్లు రిజిస్ట్రేషన్ చేసి ఇస్తామని మభ్య పెట్టి ఓట్లు దండుకుని ఐదేళ్లలో ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వలేదని చెప్పారు. మరోవైపు అవినీతి రహిత





పాలన అందిస్తున్నామని చెబుతున్నారని, ఆచరణలో మాత్రం డ్వాక్రా మహిళలకు రుణాల మంజూరు నుంచి ప్రతి పనికీ ఒక రేటు కట్టి వసూలు చేస్తున్నారని తెలిపారు. అందువల్లే నిరంతరం ప్రజల పక్షాన పోరాడే కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# నిమ్రా లో రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు



**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 25 (వార్తా ప్రభ ప్రతినిధి):–** మండల పరిధిలోని నిమ్రా ఫార్మశీ కళాశాలలో గురువారం నాడు రోడ్డు భద్రతా పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిధిగా హెూండా కంపెనీ ప్రతినిధి ఫణి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు జాగ్రత్త వహించాలని, ముఖ్యంగా ప్రమాదాలను నివారించేందుకు అనుసరించాలసిన జాగ్రత్తలను విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణం చేసి తల్లిదండ్రులకు కోత మిగిల్చడం సరికాదని కోరారు. మైనర్ బాల బాలికలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వద్దని తల్లిదండ్రులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్. జనార్ధన్ మాట్లాడతుష రోడ్డు ప్రమాదాల వలన ఎందరో విద్యార్థులు భవిష్యత్తు కోల్పోతున్నారని, రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డైరెక్టర్ సలామ్ గౌస్, ప్రొఫెసర్ రవి కుమార్, ప్రోగ్రామ్ సమన్వయ కర్త చేరుకూరి విద్యులత పాల్గొన్నారు.

# ఎన్డీఏ అభ్యర్థి కామినేని శ్రీనివాస్ కు జై కొడుతున్న వైసీపీ నాయకులు.

## కలిదిండిలో ఖాళీ అవుతున్న వైసిపి పార్టీ.





**కలిదిండి ఏప్రిల్ 25 (వార్తా ప్రభ)** కలిదిండి మండలం లో వైస్సార్సీపీ కి గట్టి షాక్ , కలిదిండి తో పాటు మూడు మండలాల జడ్పిటిసిలు ఎన్డీఏ కూటమిలో చేరగా ఈ రోజు మట్టగుంట గ్రామం నుండి వైస్సార్సీపీ ఎంపీటీసీ ఒడుగు గణపతి మరియు పంచాయతీ వైస్సార్సీపీ వార్డ్ నెంబర్లు తిరుమణి ఏడుకొండలు,పెద్ద సింగు చంద్రావు, కొల్లాటి గోకర్ణస, బలగం శ్రీను, తిరుమణి వెంకటనారాయణ , మరియు కొండంగి గ్రామం నుండి తిరుమల శెట్టి కమల్ దాస్, తిరుమల శెట్టి నరసింహస్వామి తదితరులు ఈరోజు కైకలూరు నియోజకవర్గం అసెంబ్లీ ఎన్డీఏ అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్,కమ్మిలి విట్టల్ రావు సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మరియుకలిదిండి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోకల జోగి రాజు గారు బోమ్మనబోయిన విజయలక్ష్మి గారు అంద్రాజు శ్రీను గారి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు ఈ సందర్భంగా శ్రీనివాస్ గారు రాబోయే రోజుల్లో మనం అందరం కలిసి పని చేద్దామని తెలిపారు..

# సుజనా గెలుపు కోసం బెజవాడ పశ్చిమ నియోజకవర్గానికి మోదీ రాక

## విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో త్వరలో మోదీ రోడ్ షో సుజనా సమక్షంలో బీజేపీలో చేరిన కాంగ్రెస్ సీనియర్ నేత పోతిన వెంకటేశ్వరరావు

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజక వర్గంలో త్వరలో ప్రధాని మోదీ రోడ్ షో జరగనుంది. ఈ



విషయాన్ని విజయవాడ పశ్చిమ బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి ప్రకటిం చారు. కేంద్ర మాజీ మంత్రి అరుణ్ సింగ్, సీనియర్ నేత మర్రి శశిధర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోతిన వెంకటేశ్వరరావు బీజేపీలో చేరారు. వెంకటేశ్వరరావు తో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు బీజేపీలో చేరారు. పశ్చిమ నియోజక వర్గం లో ప్రధాని మోదీ రోడ్ షో ఖరారైందని సుజనా చౌదరి తెలిపారు. అరాచక పాలన పోయి మంచి పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని, ప్రధాని వద్దకు నియోజక వర్గ సమస్యలు తీసుకు వెళ్లి పరిష్కారం చేస్తానని సుజనా అన్నారు. ఏపీలో చంద్రబాబు సీఎం కావడం ఖాయమని, సుజనా చౌదరి భారీ మెజారిటీతో గెలుస్తారని ఇదంతా జరిగాక అందరినీ అయోధ్యకు తీసుకు వెళ్తానని అరుణ్ సింగ్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, సీనియర్ నేతలు ?పైలా సోమినాయుడు, భోగవల్లి శ్రీధర్, బాడిత శంకర్ తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా గయాసుద్దీన్ (ఐజా)నామినేషన్

## బిందెమీద బిందె పెట్టి లంబాడీ మహిళలు సంప్రదాయం నృత్యాలతో వెంటరాగా వేలాది మంది వెంట రాగా కోలాహలంగా నామినేషన్ ర్యాలీ



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 25,: (వార్తా ప్రభ ప్రతినిధి)** బిందెమీద బిందె పెట్టి లంబాడీ మహిళలు సంప్రదాయం నృత్యాలతో వెంటరాగా...వేలాదిమంది అభిమానులు తమ నాయకునికి జిందాబాద్ అంటూ వెంటరాగా అంగరంగ వైభవంగా పండుగ వాతావరణం లో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఇండిపెండెంట్ అభ్యర్థిగా జనసేన విజయవాడ నగర అధికార ప్రతినిధి, ఐజా గ్రూప్ చైర్మన్ షేక్ గయాసుద్దీన్ (ఐజా) గురువారం తన నామినేషన్ వేశారు. పాల ఫ్యాక్టరీ సమీపంలోని సాయిరాం థియేటర్ వద్ద నుంచి ప్రారంభమైన గయాసుద్దీన్ ర్యాలీ చిట్టినగర్ సెంటర్ ,కొత్తపేట నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి మీదగా రథం సెంటర్ వరకు జరిగింది. ఆద్యంతం ఎంతో హుషారుగా జరిగిన ర్యాలీలో మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గయాసుద్దీన్ ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీలో ముందుకు సాగారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ విజయవాడ పశ్చిమ నియోజకవర్గంపై తనకు సమగ్ర అవగాహన ఉందని చెప్పారు. పశ్చిమ నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయని ,వాటినీ పరిష్కరించి ప్రజలకు మేలు చేయాలని లక్ష్యంతో తాను ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో నిలిచినట్లు చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని ఆయన చెప్పారు. పశ్చిమ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా తన వద్ద కొన్ని ప్రణాళికలు ఉన్నాయని, వాటిని అమలు చేస్తే పశ్చిమ నియోజకవర్గం నెంబర్ వన్ గా అభివృద్ధి చెందుతుందని ఐజా వివరించారు. కాగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన గయాసుద్దీన్ ను పలువురు ప్రముఖులు అభినందించడం జరిగింది. ఇదిలావుండగా శ్రీమంతుడు సినిమాలో లాగా ఐజా వెంట బౌన్సర్లు వెంటరావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# ప్రజలను నమ్మించేందుకే.... పేరుకే కూటమి... అంతా కుమ్మక్కు!

**■ అవినీతి రాజకీయాల నిగ్గు తేల్చే బ్యాటరీ టార్చ్ ■ పశ్చిమను మోడల్ నియోజకవర్గంగా మారుస్తా ■ పశ్చిమ ప్రజలకు ప్రత్యామ్నాయం జైభారత్ ■ ఊర్మిళానగర్లో పోతిన రాము ఇంటింటి ప్రచారం ■ పశ్చిమలో తరచూ మారే నేతలతో అభివృద్ధికి విఘాతం ■ జై భారత్ నేషనల్ పార్టీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన వెంకట రామారావు (రాము)**



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడలో పేరుకే కూటమి... ఏపీలో రాజకీయం అంతా కుమ్మక్కు అని జైభారత్ నేషనల్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోతిన వెంకట రామారావు విమర్శించారు. విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన రాము స్థానిక ఊర్మిళా నగర్లో గురువారం ఇంటి ప్రచారం చేశారు. జై భారత్ బ్యాటరీ టార్చ్ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ వ్యవస్థగా వచ్చిందని, అవినీతి రాజకీయాల నిగ్గు తేల్చే పార్టీ జైభారత్ అన్నారు. విజయవాడ పశ్చిమలో ప్రజాప్రతినిధులు తరచూ మారుతుండటం వల్ల అభివృద్ధికి విఘాతం ఏర్పడుతోందన్నారు. రాజకీయ పార్టీలు ఇక్కడి అసెంబ్లీ అభ్యర్థులతోనూ రాజకీయం చేస్తున్నాయని పోతిన రాము పేర్కొన్నారు. ఒకసారి గెలిచి ఎమ్మెల్యే రెండో సారి లేకపోవడంతో, కొత్త వారు ఎక్కడి నుంచో ఇక్కడికి వచ్చి ఇక్కడ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. స్థానికుడిగా తనకు పశ్చిమ నియోజకవర్గం సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, జైభారత్ కు ఓటు వేసి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. పశ్చిమ నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా మారుస్తానని పోతిన వెంకట రామారావు స్థానిక ప్రజలకు వివరించారు

# ట్రెజరీ కార్యాలయంలో ఏసీబీ దాడులు

## లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులు పట్టు పడ్డ జూనియర్ అకౌంటెంట్ ప్రసాద్



**మచిలీపట్నం, ఏప్రిల్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం మున్సిపాలిటీ డ్రైవర్ ఉద్యోగం చేస్తూ అమీర్ మరణించటం తో భార్యకు మూడునెలల జీతం మంజూరు చేయుటకు పదివేల రూపాయలు లంచం డిమాండ్ చేయటంతో బాధితులు ఏసీబీ అధికారులను ఆశ్రయించింది. ఏసీబీ అధికారులు చాకచక్యంగా లంచం తీసుకున్న ప్రసాద్ పట్టుకున్నారు. లంచం తీసుకుంటూ ఎకౌంటెంట్ ఏసీబీ అధికారులకు పట్టు పట్టడం ఇది రెండోసారి. ఈ రైడ్ లో అవినీతి నిరోధక శాఖ ఎఎస్పీ స్నేహిత, డిఎస్పి సత్యానంద్ తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధిని,నవరత్నాలను చూసి ఓటెయ్యండి ఎమ్మెల్యే డిఎన్ఆర్.

## మీ డిఎన్ఆర్,మా తమ్ముడు ఎమ్మెల్సీ జయమంగళ మీకు అందుబాటులో ఉంటాం



**కైకలూరు ఏప్రిల్ 25 (వార్తా ప్రభ)**కైకలూరు మండల పార్టీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ జయ మంగళ మాట్లాడుతూ,ధైర్యాన్ని కోల్పోవద్దు, ప్రలోబాలకు లొంగవద్దు, మీకు అండగ డిఎన్ఆర్ తో పాటు నేను కూడా అందుబాటులో ఉంటానని, ప్రతి కార్యకర్త, మ్యానిపెస్టో ను ప్రజల ముందుకు తీసుకు వెళ్లాలని పేర్కొన్నారు. బివి రావు మాట్లాడుతూ,అంబేద్కర్ ఆశయాలతో జగన్ ప్రతి పేదవానికి సంక్షేమ పాలన అందిస్తున్నారని, కానీ జగన్ చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక మాయ మాటలు చెబుతున్నారు.కైకలూరు శాసన సభ అభ్యర్థి దూలం నాగేశ్వరరావు జగనన్న నవరత్నాలు అంటూ అనేక సంక్షేమ పథకాలను 99% ఎటువంటి దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా అందించిన ఘనత జగన్ ది అని మరో రెండు రోజులలో విడుదలవ్వుతున్న మ్యానిపెస్టో ను ప్రజలు చేరవేసింది జగనన్న సైనికులుగా, కార్యకర్తలు గా మీరేనని, ఈ ఎన్నికల వరకు మీరు కష్టపడండి తర్వాత అభివృద్ధిని నేను చేసి చూపిస్తానని, అలాగే ఈ ప్రతిపక్ష నాయకుడు గురుంచి మాట్లాడుకుంటే 2014 నుంచి చూస్తున్న ఇతని నీచ రాజకీయాలు, నీ నీచ రాజకీయాలకు త్వరలో మా కార్యకర్తలే నీకు సమాధానం చెబుతారని "పెద్ద త్రాసు పాము చలి చీమల చేతి చిక్కి చచ్చినట్లు" నిన్ను దూరంగా తరిమి కొడతారని. "మీ దగ్గర డబ్బుంటే– మా దగ్గర ప్రజలు ఉన్నారు.ఈ రోజు ఉదయం కైకలూరు లోని సీతారామ ఫంక్షన్ హాల్లో జరిగిన కైకలూరు మండల స్థాయి సమావేశమునకు ముఖ్య అతిధిలుగా కైకలూరు శాసన సభ అభ్యర్థి దూలం నాగేశ్వరరావు,శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ, నాయకులు బివి రావు లు నాయకులతో కలసి పాల్గొన్నారు. మండల ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులందరు కలిసి రెండు రోజులో విడుదలయ్యి మన ముందుకు వస్తున్న మ్యానిపెస్టో ను ప్రతి గ్రామం నుంచి నాయుకులు కార్యకర్తలు ప్రజల ముందుకు తీసుకువెళ్లి జగనన్న అందిస్తున్న సంక్షేమ పాలనను అందరం కలిసి ఒక కార్యాచరణతో ప్రజలందరికి తెలపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయుకులు, మండల నాయుకులు, వివిధ గ్రామాల నాయుకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఏపీ కోసం సుజనా సైనికుడిలా పని చేశారు

## విజయవాడ పశ్చిమలో సుజనాకు రికార్డు మెజారిటీ ఖాయం సుజనాపై పీయూష్ గోయల్ ప్రశంసలు

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి రికార్డు మెజారిటీతో గెలవడం



ఖాయమని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ జోస్యం చెప్పారు. సుజనా చౌదరి తనకు మంచి మిత్రులని, తామిద్దరం 2010లో ఒకేసారి పార్లమెంట్ లో అడుగుపెట్టామని గుర్తు చేసుకున్నారు. మోదీ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా ఏపీ ప్రజల కోసం సుజనా చౌదరి సైనికుడిలా పని చేశారని, ఏపీ భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమించారని ప్రశంసించారు. సుజనా తెలివైన, సున్నితమైన నేత అని జాతీయ ప్రయోజనాలే కాకుండా ఏపీ కోసం నిరంతరం శ్రమించిన నేత అని కొనియాడారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో సుజనాకు రికార్డు స్థాయి మెజారిటీ ఖాయమని జోస్యం చెప్పారు. ఏపీలో ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టబోతోందని, సుజనా ప్రజలకు మరింత సేవ చేస్తారని అన్నారు. కళ తప్పిన ఏపీకి చంద్రబాబు–పవన్–బీజేపీ నేతలు తిరిగి వెలుగులు తెస్తారని ధీమాగా చెప్పారు.

# మల్కాజిగిరిలో గులాబీ జెండా ఎగరాలి

## కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని గురువారం 129 సురారం డివిజన్ సంజయ్ గాంధీ నగర్ లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, అధ్యక్షులు పుప్పాల భాస్కర్లు మాట్లాడుతూ తెలంగాణ వాణిని పార్లమెంట్లో వినిపించినప్పుడే రాష్ట్రానికి వచ్చే ప్రతి ఒక్క రూపాయి సక్రమంగా చేరి మన ప్రాంతాలు అభివృద్ధి చెందడంతో పాటు సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందజేయ వచ్చున్నారు. కావున మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజా సంక్షేమం కోసం పాటుపడే బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్, సీనియర్ నాయకులు మధు మోహన్, మహిళా అధ్యక్షురాలు హేమలత,అరుణ, లక్ష్మి నారాయణ,రవి తేజ,శంకరయ్య, సజీద్, ప్రశాంత్,లావణ్య, ధనలక్ష్మి, సుభద్ర, భాగ్య, జయశ్రీ, లిబ్య తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి కాదు ఇష్టపడి చదివితే విజయాలు

## సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు ఎస్ ఆర్ ప్రత్యేకత




**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 25 (వార్తా ప్రభ ప్రతినిధి):-** గురువారం విడుదలైన జెఈఈ మెయిన్స్ రెండవ విడుత ఫలితాల్లో జాతీయ స్థాయిలో ఎస్ ఆర్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి ప్రభంజనం సృష్టించారు.పదవ తరగతిలో 470 మార్క్స్ సాధించిన విద్యార్థి ఇప్పుడు మా విద్యా సంస్థలో ఇంటర్మీడియెట్ చదివి ఇప్పుడు జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఆల్ ఇండియా స్థాయిలో 42వ ర్యాంకు సాధించటం ఆనందంగా ఉందని సంస్థ ప్రతినిధులు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా స్థాపించిన మూడో సంవత్సరంలోనే 412 మంది నిట్ కళాశాలలో అడ్మిషన్స్ పొందారని వెల్లడించారు.విజయవాడ లోని గుంటుపల్లి కాలేజీ విద్యార్థి సాత్విక్ రెడ్డి జాతీయ స్థాయిలో 42వ ర్యాంకు,సాయి రోహిత్ 4006వ ర్యాంకు,ఎస్ ఆర్ భవానీపురం కాలేజీ విద్యార్థి జి నవీన్ కృష్ణ 385వ ర్యాంకు,ఎస్ ఆర్ సిద్దార్థ నగర్ కాలేజీ విద్యార్థి గురు వెంకట కృష్ణ 4852వ ర్యాంకు, ఎస్ ఆర్ గొల్లపూడి కాలేజీ నవనీత్ 1330వ ర్యాంకులు సాధించారని వెల్లడించారు.విజయవాడ లోని అన్ని బ్రాంచెస్లో 73 మంది విద్యార్థులు నిట్ లో సీట్లు సాధించడం గర్వంగా ఉందని ఎస్ ఆర్ కళాశాల జిఎం రాజేంద్ర ప్రసాద్, డిజిఎం జె.వి.రమణ తెలిపారు.ఈ ర్యాంకులు సాధించటం పట్ల విద్యార్థులను, అధ్యాపకులకు అభినందించారు.ఈ విజయానికి కారకులైన విద్యార్థులకు, తల్లిదండ్రులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోర్ డీన్ అరవింద్, జోనల్ ఇన్చార్జు కృష్ణా రావు,కొమ్మెర మహేందర్ రెడ్డి, నాగరాజు, ప్రిన్సిపాల్స్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### అంగన్వాడీ సెంటర్ లో వార్షికోత్సవ సంబరాలు...

**బెల్లంపల్లి ఏప్రిల్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బెల్లంపల్లి పట్టణంలోని అశోక్ నగర్ 1 అంగన్వాడీ సెంటర్ లో గురు వారం వార్షికోత్సవం కార్యక్ర మం నిర్వహించినట్లు సూపర్ వైజర్ జ్యోతి తెలిపారు.ఈ కార్యక్రమంలో పిల్లలకు ప్రోగ్రెస్ కార్డులు పంపిణీ చేసారు, పిల్లల తల్లులకు ఐసిడిఎస్ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ జ్యోతి, అంగన్వాడీ టీచర్లు స్వరూప, భారతి,ఆయా సుజాత, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు...

# అక్షరాలమండి మేము!!



అక్షరాలమండి మేము
అక్షయపాత్రలం మేము
ఆత్మబంధువులం మేము
ప్రేమ సింధువులం మేము
రాబందులం కాదు కాదు
కామాంధులం కాదు కాదు
స్వార్థ గుణం లేదు లేదు
కోపమసలు రాదు రాదు
కవీంద్రులకు స్నేహితులం
బహు అభిమానపాత్రలం
అజ్ఞానం పారద్రోలే
విజ్ఞాన కాగడాలం
పుస్తకాలలో ఉంటాం
మస్తకాలలో ఉంటాం
భవితకు బంగరు బాటలు
గురుదేవులై వేస్తుంటాం
విద్యార్థులంటే ప్రేమ
కలాలకూ మేముంటే
అంతులేని అనురాగం
అందిస్తాం సహకారం
మీడియాకు గొంతులౌతాం!
ప్రశ్నించే శక్తులవుతాం!
సిగ్గు లేని సమాజాన్ని
నిగ్గుదీసి కడిగేస్తాం!
ప్రేమిస్తే ప్రాణమిస్తాం
అందలమూ ఎక్కిస్తాం
విశ్వమాన ప్రేమికులం
అందరికీ సేవకులం
మేము లేకుంటే కలం
కూడా ముందుకు సాగదు
గాంభీర్యమైన గళం
శ్రుతిలయలూ అందుకోదు
నిరక్షరాస్యతను తరిమి
అక్షరాస్యతను పెంచి
లోక కళ్యాణానికీ
మేమూ పాటుపడుతాం
అక్షరాలమండి మేము
చిరంజీవులమండి మేము
నమ్మితే వమ్ము చేయము
వెన్నుపోటుకు సుదూరము

**-గద్వాల సోమన్న**
9966414580

# రామగుండం స్కామ్స్ డిస్ట్రాయర్ సీపీ శ్రీనివాస్!!

## ఆట(పేక) అట్టర్ ఫ్లాప్... టాస్క్ (పోలీస్) బిగ్ సక్సెస్
## ఏడుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్
## స్థావరం(లాడ్జి)పై దాడి... 2,51, 130రూ నగదు స్వాధీనం



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 25 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని స్కామ్స్ డిస్ట్రాయర్ సీపీ శ్రీనివాస్ అని పలువురు సోషల్ మీడియా వేదికగా ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. తాజాగా గోదావరిఖని ఎన్టిపిసిలోని ఒక లాడ్జిలో పేకాట శిబిర గుట్టు రట్టు చేశారు టాస్క్ ఫోర్స్ పోలీసులు. పేకాట ఆడుతూ ఏడుగురు నిందితులు దాసరి మల్లేష్, పెట్టం జంపయ్య, కంచరపు వెంకట్రావు, సాయి వెంకటేష్, పూస వెంకన్న, తవటం రమేష్, భీమెల్లి శ్రీనివాస్ వద్ద నుండి 2,51,130 రూపాయల నగదు, 7 మొబైల్ ఫోన్స్,



నాలుగు బైకులు, ఒక ఫోర్ వీలర్ స్వాధీనం చేసుకున్నట్లు వివరాలను వెల్లడించారు సిపి కార్యాలయం. ఆట(పేక) అట్టర్ ఫ్లాప్... టాస్క్ (పోలీస్) బిగ్ సక్సెస్ అని ప్రకటన చూసిన పలువురు తమ తమ అభిప్రాయాలను పంచుకుంటున్నారు. ఏది ఏమైనా రెగ్యులర్ పీడీఎస్ రైస్ స్కాం, నాడు క్యాసినో స్కామ్, నిన్న ఫింగర్ ప్రింట్స్ క్లోనింగ్ స్కామ్, నేడు పేకాట తదితర అంశాలపై ఉక్కు పాదం మోపుతున్న సిపి శ్రీనివాస్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ అని పలువురు ప్రశంసించడం కొస మెరుపు.

# కాంగ్రెస్ పార్టీ దాటికి ఖాళీ అవుతున్న కారు పార్టీ

## వడ్డే కొత్తపల్లి గ్రామానికి చెందిన పలువురు బి ఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిక
## పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**తొర్రూరు ఏప్రిల్ 25(వార్తా ప్రభ)**పెద్ద వంగర మండలం వడ్డే కొత్తపల్లి గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, బి ఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి గురువారం తొర్రూర్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వడ్డేకోతపల్లి గ్రామానికి చెందిన ముత్తినేని రమాదేవి శ్రీనివాస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, తంగలపల్లి మల్లికార్జున చారి రైతు సమన్వయ కమిటీ చైర్మన్ వారితో పాటు 25 మంది ఉన్నారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం చేకూరుతుందని నమ్మకంతోనే, బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో అధికంగా చేరుతున్నారని వారన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో , పార్టీలో చేరిన ప్రతి కార్యకర్త పాత కొత్త తేడా లేకుండా కలిసికట్టుగా పనిచేసి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అయిన కడియం కావ్యాను, అత్యధిక మెజార్టీతో గెలిపించే విధంగా కృషి చేయాలని వారు సూచించారు. పార్టీలో చేరిన వారందరికీ తగిన గుర్తింపుతో పాటు, ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించినమాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ప్రవీణ్ రావు, సీనియర్ నాయకులు నెహ్రూ నాయక్ లను ఝాన్సీ రెడ్డి అభినందించారు.

# హమీద్ పటేల్ ఆధ్వర్యంలో సొంతగూటికి మాజీ టిఆర్ఎస్ నాయకులు రమేష్

## కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 25 (వార్తాప్రభ):**కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ కి చెందిన రమేష్ ఇటీవల కాంగ్రెస్ పార్టీ లో చేరగా తిరిగి స్వంత గూటికి బీఆర్ఎస్ పార్టీలోకి రాగ, కార్పొరేటర్ హమీద్ పటేల్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే ఆరెక పూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వారు బూటకపు హామీలు,అమలు కానీ హామీలతో ప్రజలను మభ్య పెట్టి అధికారంలోకి వచ్చారు అని,పక్క పార్టీల వారిని పార్టీ లో చేర్చుకుంటు పైశాచిక ఆనందం పొందుతున్నారు అని,ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం ను ఎంతగానో అభివృద్ధి చేశామని,రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని,మంచి పనులు ఎన్నో చేశాం నిండు మనసు తో ఎంపీ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు,ప్రతి ఒక్కరు బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు సైనికుడిగా పనిచేయాలని,బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలని పేర్కొన్నారు,అందరికి మంచి భవిష్యత్తు ఉంటుందని,ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటామని, ప్రతి ఒక్కరం కష్టపడలని గాంధీ పేర్కొన్నారు.ప్రతి ఒక్కరు సైనికుడిగా పనిచేయాలని,బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలని పేర్కొన్నారు,అందరికి మంచి భవిష్యత్తు ఉంటుందని,ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు



# ఇబ్రహీంపట్నం లో కొనసాగుతున్న వసంత ప్రచారం

## వసంత కృష్ణ ప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ కుటుంబ సభ్యులు సైతం ప్రచారం





**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 25(వార్తా ప్రభ ప్రతినిధి):-** ఇబ్రహీంపట్నం లో మైలవరం నియోజకవర్గ కూటమి అభ్యర్థి వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ప్రచారం కొనసాగుతుంది. గురువారం దాములూరు గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మహిళలు వసంతకు ఆత్మీయ స్వాగతం పలికారు హారతులు పూల పూలు జల్లి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా తెదేపా కూటమి అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోసం టీడీపీ మహాకూటమికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు.ప్రజలు మార్పు కోసం ఎదురు చూస్తున్నారని, ఎన్డీఏ కూటమి కి మద్దతు తెలిపి సైకిల్ గుర్తుకు ఓట్ల వేయాలని విజ్ఞప్తి చేశారు.సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలను ప్రజలకు అందజేశారు.భర్త విజయాన్ని కాంక్షిస్తూ వసంత సతీమణి శిరీష, కొడుకు ధీమంత్ సాయి సైతం ప్రచారం నిర్వహించారు. అన్ని వర్గాల వారికి మంచి జరగాలంటే రాష్ట్ర లో టీడీపీ ప్రభుత్వం రావాలని,మైలవరం లో వసంత కృష్ణ ప్రసాద్ గెలవాలని ప్రజలను విజ్ఞప్తి చేస్తూ ప్రచారం సాగించారు.ఈ కార్యక్రమంలో బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# నిర్మాణదారుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా-సత్యం శ్రీరంగం.

**కూకట్ పల్లి, ఏప్రిల్ 25(వార్తాప్రభ):**నేరేడ్కో వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం హెూటల్ ఎస్వీఎం గ్రాండ్, ఆల్విన్ క్రాస్ రోడ్స్, మియాపూర్లో జరిగింది. వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ సలహాదారు డా. సత్యం శ్రీరంగం వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ కొత్త ఎక్సిక్యూటివ్ కమిటీని మరియు కొత్తగా చేరిన సభ్యులను పరిచయం చేసారు. ఈ కొత్త కమిటీలో నేరేడ్కో వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా లక్ష్మీనారాయణ, నేరేడ్కో తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ గా డా. సత్యం శ్రీరంగం ను నియమించినందుకు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సలహాదారు డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ నిర్మాణదారుల సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.ఈ సందర్భంగా ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నిర్మాణదారులకు అనుమతులు త్వరితగతిన వచ్చే విధంగా చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లక్ష్మీ నారాయణ, చైర్మన్ ప్రేమ కుమార్, వైస్ చైర్మన్ వడ్డేపల్లి రంగారావు, సలహాదారులు చెన్నారెడ్డి, నర్రా నాగేశ్వర రావు,ట్రెజరర్ సుభాష్ బాబు, ఉపాధ్యక్షులు కోటేశ్వర రావు, మన్నే రవి, వెలువోలు శ్రీనివాస రావు, కార్యనిర్వాహక కార్యదర్శులు నరేంద్ర ప్రసాద్, నరసింహ రెడ్డి, ధీరజ్ కుమార్ మరియు పెద్దఎత్తున బిల్డర్స్ పాల్గొన్నారు.



# స్టేట్ నెం:1 ర్యాంకు సాధించిన భాగ్యరథి విద్యార్థులు




**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** ఏప్రిల్ 24న వెలువడిన ఇంటర్ ఫలితాలలో చింతల్ లోని భాగ్యరధి జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ప్రథమ సంవత్సరంలో బైపిసి లో అఫ్షాన్ జబీన్(438/440) మార్కులతో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. అలాగే సి ఈ సి గ్రూపులో షాహిమా (492/500) మార్కులు, ఎంపీసీ గ్రూప్ లో ఎల్.రవీనా(466/470) మార్కులు అలాగే ఎంఈసి గ్రూప్ లో బి.నందిని(485/500) మార్కులతో తిరుగులేని విజయాన్ని సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూప్ లో బి .శబ్నం (979/1000), బైపిసి గ్రూప్ లో షేక్ రషీద్ (972/1000) ఎం ఈ సి గ్రూప్ లో ఎన్.సౌమ్య (914/1000), సి ఈ సి గ్రూప్ లో సిహెచ్ సాయి చందన (976/1000) అత్యధిక మార్కులు సాధించారు .ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం విద్యార్థులను వారి తల్లిదండ్రులను సన్మానించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ .వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన విద్యార్థులకు తదుపరి సంవత్సరం ఎటువంటి ట్యూషన్ ఫీజు లేకుండా ఉచిత విద్యను అందిస్తామని, కార్పొరేట్ కళాశాలకు దీటుగా మార్పులు సాధించినందుకు అభినందనలు తెలిపారు. డైరెక్టర్ కె రామకృష్ణ మాట్లాడుతూ చింతల్ పరిసర ప్రాంతాల్లో అతి తక్కువ ఫీజులతో ఉత్తమ విద్యను అందించడానికి భాగ్యరధి కాలేజీ ఎప్పుడు ముందుంటుందని అన్నారు. నల్లా జయశంకర్ గౌడ్ మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం స్టేట్ లెవెల్ ర్యాంకులు సాధిస్తున్న భాగ్యరధి విద్యార్థులకు అభినందనలు తెలిపారు. జి రమేష్ బాబు మాట్లాడుతూ స్టేట్ ర్యాంకులు సాధించడానికి విద్యార్థులకు తగిన సూచనలు ఇస్తున్న అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు సిహెచ్ గోవిందరెడ్డి మాట్లాడుతూ ఈ విజయపరంపర ప్రతి సంవత్సరం కొనసాగించాలని అందుకు మా డైరెక్టర్లు ఎప్పుడు విద్యార్థులకు అధ్యాపకులకు తోడుగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కే.రామకృష్ణ ,జీ .రమేష్ బాబు, నల్ల జై శంకర్ గౌడ్, చల్లా గోవిందరెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హయాంలోనే గణనీయమైన అభివృద్ధి - డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



**నిజాంపేట్ ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ 29, 27వ డివిజన్ లో శ్రీ రామ్ కుంట పార్కు, బండారి లేఔట్ లో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు బొర్రా దేవి చందు ముదిరాజ్, జ్యోతి నర్సింహా రెడ్డి, పైడి మాధవి, సుజాత, రఘువేంద్ర రావు, బాలాజీ నాయక్, పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మార్నింగ్ వాకర్స్, ఇంటింటి ప్రచారంలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రవి కాంత్, నర్సింహా రెడ్డి, బొర్రా చందు, చంద్రగిరి సతీష్,ఎన్ఎంసి మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, నాయకులు గోపాల్ కృష్ణ ముదిరాజ్, స్వామి, దశరథ్, అజయ్ చౌదరి, అనిల్,దూసకంటి వెంకటేష్, డివిజన్ అధ్యక్షులు బొబ్బా శ్రీనివాస్, ఆవుల ఎల్లయ్య, స్టాలిన్ రెడ్డి, నర్సింహా రాజు ,మధుసూదన్ , ప్రవీణ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణ మంజరి ,సంధ్య రాణి, మహిళా నాయకులు కల్పనా, రోజా,రాణి,సరస్వతి, మంజుల, యువకులు ప్రవీణ్, ఉమా శంకర్, సన్నీ, మార్నింగ్ వాకర్, అసోసియేషన్ సభ్యులు, స్థానికులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామసేన యూత్ ఆధ్వర్యంలో కాషాయ ధ్వజం ఎగరవేసిన మల్కాజ్గిరి లోక్ సభ అభ్యర్థి ఈటెల రాజేందర్..

### ఈటెల రాజేందర్ గెలుపు ఖాయం..




**కాప్రా, కుషాయిగూడ, ఏప్రిల్, 25:(వార్తా ప్రభ)**కుషాయిగూడ వి ఎన్ రెడ్డి కాలనీలో శ్రీరామసేన యూత్ సేన ఆధ్వర్యంలో మల్కాజ్గిరి లోక్ సభ అభ్యర్థి ఈటెల రాజేందర్ ప్రచారంలో భాగంగా కాషాయ ధ్వజం ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అర్బన్ చల్ల ప్రభాకర్, చర్లపల్లి డివిజన్ జనరల్ సెక్రెటరీ పరుశు రాం, మధు, చిందం శ్రీకాంత్, భాస్కర్,విక్రమ్,భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు ప్రారంభం




మైలవరం,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) : మోస్ట్ చారిటబుల్ ట్రస్ట్, మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తాధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ టైలరింగ్, బ్యూటీషియన్,మగ్గం డిజైనర్ వర్క్, స్పోకెన్ ఇంగ్లీష్, చెస్ శిక్షణ తరగతులు గురువారం ప్రారంభమ య్యాయి.నూజివీడు రోడ్డులోని మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం లో ఈ ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభించారు.మోస్ట్ చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు కాటంనేని వెంకటేశ్వర రావు,అధ్యక్షులు చనమోలు వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి జవ్వాజి వెంకట రామారావు,ఉపాధ్యక్షులు అడుసుమిల్లి విఠల్ బాబు ముఖ్య అతిధులుగా పాల్గొని శిక్షణా తరగతులను ప్రారంభించారు. అనంతరం మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధ అధ్యక్షతన జరిగిన సదస్సులో కె వి ఆర్ మాట్లాడుతూ యువతకు,మహిళలకు ఉపయోగపడే ఇలాంటి నైపుణ్య శిక్షణ అందించి వారి ఆర్ధికాభివృద్ధి కి తోడ్పడటం సంతోషంగా ఉందన్నారు. అధ్యక్షులు చనమోలు వరప్రసాద్ మాట్లాడుతూ 45 రోజుల పాటు జరిగే ఈ శిక్షణను అందరూ సద్వినియోగం చేసుకోవాలని,శిక్షణ అనంతరం సర్టిఫికేట్స్ అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సూర్య నారాయణ, డి.విజయలక్ష్మి, జూలకంటి ప్రసాద్ ,శాగం జమిలిరెడ్డి,దునకా ప్రసాద్, వీరాచారి ,సీతారామయ్య అధిక సంఖ్యలో విద్యార్థులు,మహిళలు పాల్గొన్నారు.

## సజ్జలా నోరు అదుపులో పెట్టుకో:మల్లాడి రాజేంద్రప్రసాద్

కాకినాడ,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) : సినీ నటుడు,పద్మ విభూషణ్ డా. చిరంజీవిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తక్షణమే నోరు అదుపులో పెట్టుకోవాలని, లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని కాకినాడ జగన్నాథపురానికి చెందిన ప్రముఖ సంఘసేవకుడు,సేవా రత్న,జనసేన పార్టీ పార్లమెంటరీ సభ్యుడు మల్లాడి రాజేంద్రప్రసాద్ హెచ్చరించారు.ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.జగన్ పాలనలో మూషికంలా చేరి ప్రజల సొమ్ము తిని పందికొక్కులు ఆ మారాడని పేర్కొన్నారు.అధికార మదంతో శకునిలా మారి సొంత పార్టీ ఎమ్మెల్యేలతో నే ఛీ కొట్టించుకున్న స్థాయి నీదన్నారు.అటువంటి నీకు చిరంజీవిని విమర్శించే స్థాయి లేదని ,నోరు అదుపులో పెట్టుకోకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదని రాజేంద్రప్రసాద్ హెచ్చరించారు.

## ఇసుక ట్రాక్టర్ సీజ్

● బుడమేరు నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్న ఎస్ఈబి ఎస్ఐ సుబ్బిరెడ్డి ● వాల్టా యాక్ట్ కింద కేసు నమోదు చేసిన జి.కొండూరు ఎస్సై




జి.కొండూరు,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) : మండలంలోని చిన నందిగామ గ్రామం వద్ద బుడమేరు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ (ఎపి 05 బి డబ్ల్యూ 9062)ను మైలవరం ఎస్ఈబి ఎస్సై సుబ్బిరెడ్డి అదుపులోకి తీసుకొని జి.కొండూరు పోలీస్ స్టేషన్ కి అప్పగించారు.ఎస్ ఐ ట్రాక్టర్ ను సీజ్ చేసి ట్రాక్టర్ డ్రైవర్ చిన నందిగామ గ్రామానికి చెందిన కె.రామకృష్ణ పై వోల్టా కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## పాలిసెట్-2024 నిర్వహణకు సర్వం సిద్ధం : సురేష్ కుమార్

● 442 కేంద్రాలలో ఏప్రిల్ 27వ తేదీన ప్రవేశ పరీక్ష ● వేసవి దృష్ట్యా అందుబాటులో మంచినీరు, వైద్య సదుపాయం ● ట్రాఫిక్ సమస్యల దృష్ట్యా పరీక్షా కేంద్రాలకు ముందస్తుగా చేరుకోండి ● సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి

విజయవాడ,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) : విద్యార్ధులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా "పాలిసెట్- 2024" నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని నైపుణ్యాభివృద్ధి శాఖ కార్యదర్శి సురేష్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ లలో ప్రవేశం కోసం నిర్వహించే "పాలిసెట్- 2024" నిర్వహణకు సంబంధించి గురువారం సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ కార్యాలయంలో హైబ్రీడ్ విధానంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా శనివారం పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష జరగనుంది. సురేష్ కుమార్ అన్ లైన్ లో సమీక్షలో పాల్గొని పలు కీలక సూచనలు చేసారు. వడగాలుల తీవ్రత నేపధ్యంలో ప్రతి కేంద్రం వద్ద మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసి అత్యవసర మందులు సిద్ధంగా ఉంచాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అయా శాఖల అధికారులకు ముందస్తు సమాచారం ఇచ్చి సమన్వయం చేసుకోవాలన్నారు. పదవ తరగతి తర్వాత ఉజ్వల భవిష్యత్తుతో కూడిన ఉద్యోగ అవకాశాలు పొందడానికి ఉత్తమమైన మార్గం "పాలిటెక్నిక్ విద్య" మాత్రమేనని సురేష్ కుమార్ పేర్కొన్నారు. పాలిటెక్నిక్ పూర్తి అయిన వెంటనే సత్వర ఉపాధి కల్పించేందుకు వివిధ పరిశ్రమలతో ఒప్పు%శీ%దములు చేసుకున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ లేబరేటరీలను ఆధునీకరించి, వసతి కల్పనను సైతం మెరుగుపరచామని, ఎన్ బిఎ గుర్తింపు పొందిన 36 ప్రభుత్వ పాలిటెక్నిక్ లలో విద్యార్ధులకు మరింత మెరుగైన విద్య నందించనున్నామని సురేష్ కుమార్ తెలిపారు. సాంకేతిక విద్యాశాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఏప్రిల్ 27వ తేదీన జరిగే ప్రవేవ పరీక్షకు 442 కేంద్రాలలో 1,59,783 మంది ధరఖాస్తు చేసుకున్నారన్నారు. బాలికలు 64,538 కాగా, బాలురు 95,245 మంది ఉన్నారని, రాష్ట్రస్థాయిలో పరీక్ష నిర్వహణకు 65 సమన్వయ కేంద్రాలను ఏర్పాటు చేసామన్నారు. ఉదయం 8 గంటల తరువాత భద్రతా కేంద్రాల నుండి పరీక్షా పత్రాలు పరీక్షా కేంద్రాలకు చేరుకుంటాయని, పదకొండు గంటలకు ప్రవేశ పరీక్ష ప్రారంభం అవుతుందని వివరించారు.

## ఉద్యోగుల్లో ధైర్యం నింపడానికే అంతర్గత సమావేశాలు

● ఎన్నికల ప్రవర్తన నియమావళి పేరుతో ● ఉద్యోగులను భయబ్రాంతులకు గురి చేస్తున్నారు. ● ఐక్య వేదిక చైర్మన్ కె ఆర్ సూర్య నారాయణ




విజయవాడ, ఏప్రిల్ 25 (వార్తాప్రభ) : ఎన్నికల ప్రవర్తనా నియమావళి పేరుతో ఉద్యోగుల్లో భయాందోళనలకు గురి చేసేలా సోషల్ మీడియాలో అనేక పోస్టులు వస్తున్నాయని ఉద్యోగులు ప్రజలు ఎన్నికల ప్రవర్తన నియమావాలిలో స్వేచ్ఛగా మాట్లాడుకోకూడదని అంతర్గత సమావేశాలు పెట్టకూడదని రకరకాల ఊహాగానాలు భయాలు సృష్టిస్తున్నారని వీటన్నిటినీ తొలగించడానికి రాజ్యాంగం, ప్రజలకు ఉద్యోగులకు కల్పించిన హక్కులను తెలియపరచడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ సంఘాల ఐక్యవేదిక కృషి చేస్తుందని ఈ క్రమంలోనే రాష్ట్రంలోని పలుచోట్ల అంతర్గత సమావేశాలను విజయవంతంగా నిర్వహించామని ఐక్యవేదిక చైర్మన్ కె ఆర్ సూర్య నారాయణ పేర్కొన్నారు. ఈరోజు మాకు మాకినేని బసవపు అన్నయ్య విజ్ఞాన కేంద్రం విజయవాడ నందు జరిగిన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన రాజ్యాంగం ప్రజలకు ఉద్యోగులకు అనేక హక్కులు కల్పించిందని ఎన్నికలవేళ ప్రతి ఒక్కరు నిష్పక్షపాతంగా స్వేచ్ఛగా తమ ప్రాథమిక హక్కులను విధులను చర్చించుకునేలా చాలా స్పష్టంగా రాజ్యాంగంలో అదేవిధంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి లో పేర్కొందని , ఎన్నికల ప్రవర్తనా నియమావళి కేవలం రాజకీయ నాయకులు ఎన్నికల్లో పోటీ చేసే వారికి మాత్రమేనని ఇది ఉద్యోగుల అంతర్గత సమావేశాలకు వర్తించదని మా సమావేశంలో ఎలాంటి రాజకీయ ప్రస్తావనగాని పార్టీల పేరుగాని ఉండదని కేవలం ఉద్యోగులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కార మార్గాల అన్వేషణ గురించి మాత్రమే చర్చలు జరుపుతున్నామని తెలియజేశారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఎన్నికల ప్రవర్తన నియమావళి పై పూర్తి అవగాహన తెచ్చుకోవాల్సిన అవసరం ఉందని ఈ సమయంలో ప్రజలకు జవాబు దారిగా ఉండేది కేవలం ప్రభుత్వ ఉద్యోగులేనని వారి యొక్క హక్కులను కాపాడే ఉద్యోగులే తమ హక్కులు ఏంటో తెలుసుకోలేని పరిస్థితుల్లో ఉంటే సమాజం ఎలా ఉంటుందో ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో ఐక్యవేదిక ప్రధాన డిమాండ్లైన సిపిఎస్ జిపిఎస్ రద్దు ఓపిఎస్ పునరుద్ధరణ 12వ పిఆర్సి సత్వర అమలు, సకాలంలో డిఏ ల చెల్లింపు, 25వేల కోట్లు పైగా ఉన్న పెండింగ్ పిఆర్సి ఎపిజిఎల్ఐ బకాయిల చెల్లింపు, ఒకటో తేదీనే జీతాలు ,పెన్షన్ చెల్లింపు చట్టబద్ధం చేయడం, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, పెన్షనర్లకు అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ అమలు ,మెరుగైన ఎంప్లాయిస్ హెల్త్ స్కీము అమలు,ఉద్యోగులకు ఉపాధ్యాయులకు ఇళ్ల స్థలాల కేటాయింపు, ఉపాధ్యాయులకు ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్యకి శాశ్వత పరిష్కారం మెరుగైన విద్యా వ్యవస్థ ఏర్పాటుకు చట్టబద్ధ చర్యలు, గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు, సర్వీస్ రూల్స్ అమలు తదితర సంస్థాగత సమస్యల పరిష్కారం ,ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగుల విలీన సమస్యల పరిష్కారం, ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి చట్టబద్ధమైన వ్యవస్థ ఏర్పాటు అనే సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో ఐక్యవేదిక కో చైర్మన్ కరణం హరికృష్ణ సెక్రెటరీ జనరల్ బాజీ పఠాన్ ,వైస్ చైర్మన్లు పాపారావు , కేదారేశ్వర రావు, రవీంద్ర బాబు, డిప్యూటీ సెక్రటరీ నరసింహ రావు, జాయింట్ సెక్రెటరీ అబ్దుల్ రజాక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మాగంటి శ్రీనివాసరావు, జిల్లా చైర్మన్ కిషోర్ ,నాగ సాయి , విజయ్, రంగనాథ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పాలన కోసం రాష్ట్ర ప్రజలు ఎదురుచూపు

● 24వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో కొండబాబు



కాకినాడ,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) : ఐదేళ్ల వైసీపీ జగన్ రెడ్డి పాలనతో విసిగిపోయిన ఆంధ్ర రాష్ట్ర ప్రజలు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి ప్రదాత విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడి పాలన కోసం ఎదురు చూస్తున్నారని కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ జనసేన బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వనమాడి కొండబాబు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం కొండబాబు భాజపా నగర అధ్యక్షులు గట్టి సత్యనారాయణ, నియోజకవర్గ పరిశీలికలు దేశంశెట్టి లక్ష్మీనారాయణతో కలసి స్థానిక 24వ డివిజన్లో ఇంటింటా ప్రచారం నిర్వహించి,సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, గ్లాసు గుర్తుపై ఓట్లు వేసి తంగెళ్ళ ఉదయ్ కుమార్ ని ఎంపీగా గెలుపించాలని కోరారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఐదేళ్ల సైకో జగన్ పాలనతో విసిగి వేసారిన ప్రజలు, చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం వైపు చూస్తున్నారని, రాష్ట్రాన్ని అన్ని విధాలుగా భ్రష్టు పట్టించిన జగన్‌రెడ్డి తన కుటుంబంలోనే నెగ్గలేక, చెల్లెళ్లు అడిగే ప్రశ్నలకు బదులివ్వలేక నీళ్లు నములుతున్నాడని, వైసీపీకి ఓటేస్తే విధ్వంసమేనని అన్నారు. ప్రతి ఒక్కరూ రాష్ట్ర భవిష్యత్ గురించి ఆలోచించాలని పిలుపునిచ్చారు.టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకోవడం జరుగుతుందని, వైసీపీ ఐదేళ్ల పాలనలో ఆంధ్ర రాష్ట్రాన్ని కాకినాడ నగరాన్ని వైసీపీ పాలకులు విధ్వంసం చేశారని ఆరోపించారు.వైసీపి పాలనలో సామాన్య ప్రజలకు రక్షణ లేదని, వైసీపీ పార్టీకి ఓటు వేస్తే విధ్వంసానికి అరాచకానికి అవినీతికి ఓటు వేసినట్లేనని, త్వరలో జరగనున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి విజయం చేకూర్చి కాకినాడ నగర అభివృద్ధికి పునాదులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నగర అధ్యక్షులు గట్టి సత్యనారాయణ, తెలుగుదేశం పరిశీలికలు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, సంగిశెట్టి అశోక్, డివిజన్ నాయకులు పాలిక నాని, పెదపూడి కుమార్, జనసేన నాయకులు మరియమ్మ, బద్దె శివకుమార్, కంది కృప, పెదపూడి ప్రసాద్, పాలిక సూర్య, శ్రీనివాస్ చౌదరి,మార్గదర్శి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన నామినేషన్ల పర్వం

● ఆఖరి రోజు నామినేషన్లు వేసిన 13 మంది అభ్యర్థులు ● నేడు నామినేషన్ల పరిశీలన ● ఈనెల 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ ● మే 13 వ తేదీన ఎన్నికల పోలింగ్














మైలవరం,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) : నాలుగో విడత ఎన్నికలకు నామినేషన్లు దాఖలు చేసే గడువు నిన్నటితో ముగిసింది. నామినేషన్లు దాఖలు చేసేందుకు గురువారం ఆఖరి రోజు కావడంతో కొంతమంది ఇండిపెండెంట్ అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీ ల కు చెందిన అభ్యర్థు లు మొత్తం 13 మంది తమ నామినేషన్ పత్రాలను మైలవరం అసెంబ్లీ నియోజకవర్గం-82 నకు సంబందించి రిటర్నింగ్ అధికారి, మైలవరం అసెంబ్లీ నియోజక వర్గ కార్యాలయము-82 నందు రిటర్నింగ్ అధికారి మరియు జాయింట్ కలెక్టరు డా.పి.సంపత్ కుమార్ కి అందజేశారు. రెడ్డిగూడెం మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన వల్లూరు ప్రశాంతి (ఇండిపెండెంట్), కంచికచర్ల మండలం పెరికలపాడు గ్రామం ఓసి కాలనీకి చెందిన గుదే శ్రీనివాసరావు (ఇండిపెండెంట్), ఇబ్రహీంపట్నం మండలం కిలేశపురం గ్రామానికి చెందిన నంబూరి పుల్లారావు( ఇండిపెండెంట్), జి.కొండూరు మండలం కవులూరు గ్రామానికి చెందిన గాలంకి వెంకటేశ్వరరావు( బహుజన సమాజ్ పార్టీ), మైలవరం మండలం మైలవరం గ్రామానికి చెందిన సర్నాల తిరుపతి రావు ( యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ ), మైలవరం మండలం మైలవరం గ్రామానికి చెందిన సర్నాల నాగలక్ష్మి (యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ) అను వారు ఒక్కొక్క సెట్ చొప్పున తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. మైలవరం మండలం,మైలవరం అలేఖ్య ఆశ్రమం రోడ్డులో నివాసముంటున్న పోల్కంపల్లి అనిల్ కుమార్ (జాతీయ జనసేన పార్టీ)నుంచి 2సెట్లు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. అలాగే ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లిలోని ఓల్డ్ బజార్,రింగ్ సెంటర్ లో నివాసం ఉంటున్న వల్లభనేని నాగ ప్రవన్ కుమార్( ఇండిపెండెంట్), నందిగామ మండలం ఐతవరం గ్రామానికి చెందిన వసంత వెంకటకృష్ణ ప్రసాద్ ( తెలుగుదేశం పార్టీ)నుంచి ఒక సెట్టు చొప్పున నామినేషన్ పత్రాలను మైలవరం అసెంబ్లీ నియోజక వర్గ కార్యాలయము-82 నందు రిటర్నింగ్ అధికారి మరియు జాయింట్ కలెక్టరు డా.పి.సంపత్ కుమార్ కి అందజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అసెంబ్లీ,లోక్‌సభ స్థానాలకు నాలుగో విడతలో మే 13న ఎన్నికలు జరగను న్నాయి.నాలుగో దశ ఎన్నికలకు నామినేషన్లు వేయడానికి 25వ తేదీ చివరి రోజు కావడంతో ఎక్కువ మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. మొత్తం ఏడు రోజులు పాటు నామినేషన్ల పర్వం జరిగింది.ఈ నెల 29 వరకు నామినేషన్ లో ఉపసంహరణకు గడువు ఉంది.

## బెజవాడ నేపథ్యంలో కృష్ణమ్మ




విజయవాడ,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) : నగరంలో కృష్ణమ్మ చిత్ర బృందం సందడి చేసింది. బెజవాడ నగరం నేపథ్యంలో నగరంలో 60 రోజుల పాటు కృష్ణమ్మ చిత్రాన్ని నిర్మించామని ఈ చిత్రాన్ని ప్రేక్షకులు తప్పక విజయవంతం చేయాలని హీరో సత్యదేవ్ కోరారు. స్టెల్లా కాలేజ్ సమీపంలోని హివాగా స్కూల్ ఆఫ్ బ్యూటీ సెంటర్లో కృష్ణమ్మ చిత్ర బృందం గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో హీరో సత్యదేవ్ మాట్లాడుతూ కృష్ణమ్మ చిత్రాన్ని విజయవాడ పరిసర ప్రాంతాల్లో నిర్మించడం జరిగిందన్నారు. ముఖ్యంగా వన్ టౌన్ వించిపేట కొండ ప్రాంతంలో, మూలపాడు అటవీ ప్రాంతంలో సినిమా చిత్రీకరణ జరిగిందన్నారు. ఈ చిత్రంలో తాను వించిపేట భద్ర క్యారెక్టర్ లో ప్రేక్షకులకు కనబడతానని చెప్పారు. ముగ్గురు స్నేహితుల మధ్య జరిగే కథే ఈ చిత్రమని తెలిపారు. మే మూడో తేదీన ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుందని ఈ చిత్రాన్ని ప్రేక్షకులు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ ఈ చిత్రానికి సమర్పకులుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో దర్శకుడు వివి గోపాలకృష్ణ, హీరోయిన్ అర్చన అయ్యర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐ.ఐ.టి జెఈఈ మెయన్స్ -2024 లో 100 పర్సంటైల్ తో సత్తాచాటిన గుడివాడ విశ్వభారతి పూర్వ విద్యార్థులు



గుడివాడ,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :ఐ.ఐ.టి జెఈఈ మెయన్స్ - 2024 ఫలితాలలో కృష్ణాజిల్లా గుడివాడ విశ్వభారతి ఇంగ్లీషు మీడియం స్కూల్ పూర్వ విద్యార్థులు ఎమ్. సాయి దివ్య తేజ రెడ్డి, పోలిశెట్టి రితీష్ బాలాజీ, టి. జయదేవ్ రెడ్డి, డి. శ్రీనివాస్ రెడ్డి లు 100 పర్సెంటైల్ తో సంచలన విజయం సాధించారు. దేశ వ్యాప్తంగా 12,57,000 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 56 మంది 100 పర్సంటైల్ సాధించగా, అందులో 4 గురు విశ్వభారతి పూర్వ విద్యార్థులవటం విశేషం. అద్భుత విజయాన్ని సాధించిన విశ్వభారతి పూర్వ విద్యార్థులను విశ్వభారతి ఇంగ్లీషు మీడియం స్కూల్ చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ అభినందించారు.

## అడ్రస్ లేని జోగికి ప్రజలే రాజకీయ సమాధి కడతారు



కంకిపాడు,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) : మండలంలోని ఈడుపుగల్లు గ్రామంలో గురువారం టిడిపి ,జనసేన ,బిజెపి కూటమి బలపరిచిన పెనమలూరు నియోజకవర్గం అభ్యర్థి బోడె ప్రసాద్ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ఎంపీపీ దేవినేని రాజా ఆధ్వర్యంలో టిడిపి మరియు కూటమి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం కలిపారు. ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న బోడే, మాజీ ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్, మాజీ ఎంపీపీ దేవినేని రాజాని గజమాలతో సత్కరించారు. అనంతరం గ్రామంలో ప్రతి వీధిలో తిరుగుతూ ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా బోడె ప్రసాద్ మాట్లాడుతూ మైలవరం, పెడన్ నియోజవర్గాల నుంచి తరిమిన అడ్రస్ లేని జోగికి చైతన్యవంతమైన ప్రజలు రాజకీయ సమాధి కట్టాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ స్థానికంగా, నిత్యం అందుబాటులో ఉండే బోడే ప్రసాదు ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధి చేయటమే కాకుండా ఎక్కువ నిధులు అడిగే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం కన్వీనర్ ముప్ప రాజా, టిడిపి నాయకులు రవీంద్ర, తుమ్మలపల్లి హరికృష్ణ, పులి శ్రీను, అన్ని రామారావు, యలమంచిలి కిషోర్ బాబు, గ్రామ పార్టీ నాయకులు షకార్, పుట్టగుంట రవి, తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ నామినేషన్

హాజరైన గుజరాత్ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి




కరీంనగర్,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) : కరీంనగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర రజనీకాంత్ బాయ్ పటేల్, కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి, మహిళా నాయకురాలు గంద్ర నళిని, కిరణ్ హాజరయ్యారు. ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి బండి సంజయ్ కుమార్ రెండు సెట్ల నామినేషన్ పత్రాలను అందజేశారు.

# నియోజకవర్గంలో ఫ్యాన్ జోరు..! తగ్గిన సైకిల్ స్పీడ్..?

● ఓవర్ కాన్ఫిడెంట్‌లో నియోజకవర్గ తెలుగు తమ్ముళ్లు

**కంకిపాడు,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** 2024 ఎన్నికల ప్రచారంలో భాగంగా పెనమలూరు నియోజకవర్గం నుంచి తెలుగు దేశం, వైయస్సార్ సీపీ పార్టీలు బరిలో ఉండగా.. ఆయా పార్టీలు ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఎవరికి వారు గడప గడపకు, కార్యకర్తలతో సమావేశం, ముఖ్య నాయకులతో మీటింగ్‌లు పెట్టుకుంటు ముందుకు సాగుతున్నారు.ముఖ్యంగా వైఎస్సార్ సీపీ నుంచి నియోజకవర్గ అభ్యర్థిగా స్థానికేతరుడు అయిన జోగి రమేష్ నియోజకవర్గంలోని ముఖ్యనాయకులతో ప్రతి గంటకు ఏం జరుగుతుందనే సమా చారాన్ని తెలుసుకుంటూ, ప్రచార పర్వాన్ని కొనసాగిస్తున్నారు. అదేవిధంగా ఎక్కడ కూడా చిన్న చిన్న పొరపాట్లు జరగకుండా ప్రచార పర్వాన్ని ఫుల్ జోష్‌తో ముందుకు సాగిస్తున్నారు. దీంతో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు ఉత్సాహంతో ముందుకు సాగుతున్నారు. మరో వైపు చూస్తే తెలుగు దేశం పార్టీ నుంచి నియోజకవర్గ ప్రజలకు సుపరిచితుడు, నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అయిన బోడే ప్రసాద్ బరిలో నిలవగా, గత కొద్ది రోజులుగా స్తబ్దుగా ఉండడంతో పాటు పార్టీ నిర్వహించే ప్రచారంతో జోష్ లేకపోవడంతో కార్యకర్తలు కొంత అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనికి ముఖ్య కారణం 2014 ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ అండతో అధికారంలో వచ్చాము, అదేవిధంగా ఈ ఎన్నికల్లో కూడా పవన్ కల్యాన్ సపోర్టు ఇస్తున్నారు కాబట్టి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందనే భ్రమలో ఉన్నారని పలువురు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. కానీ ప్రస్తుత పరిస్థితి మరో విధంగా ఉంది. నియోజకవర్గం నుంచి వైయస్సార్ సీపీ అభ్యర్థిగా స్థానికేతరుడు అయినా జోగి రమేష్ గత కొద్ది రోజుల్లోనే నియోజకవర్గంలో పూర్తి స్థాయిపట్టు సాధించి ప్రచారాన్ని ముందుకు సాగిస్తుండగా ఈ విషయాన్ని తెలుగు తమ్ముళ్లు పసిగట్టలేకపోతున్నారు.

# ఎమ్మెల్యే కొడాలి నానికు మరో బిగ్ షాక్..
## వైసీపీ నుంచి ఆగని వలసలు.. మరో కీలక నేత టిడిపిలో చేరిక



**గుడివాడ,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** గుడివాడ మండల వైసీపీ కీలక నాయకుడు, స్వర్గీయ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ గొర్రె వరలక్ష్మి భర్త గోర్రె రంగా టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము సమక్షంలో టిడిపిలో చేరారు. మోటూరులోని ఆయన స్వగృహంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళీ తో కలిసి రాము పార్టీ కండువా కప్పి రంగాను టీడీపీలోకి ఆహ్వానించారు. తనతో ఇంతకాలం నడిచిన తన సహచరులందరూ కూడా పెద్ద ఎత్తున త్వరలో టిడిపిలో చేరుతారని గొర్రె రంగా తెలియజేసారు. ముఖ్యంగా వెనిగండ్ల రాము భారీ మెజార్టీతో గెలవడంలో తన వంతు కృషి చేస్తాను అంటూ స్పష్టం చేశారు. ప్రజలకు మంచి చేసేందుకు మంచి వ్యక్తులందరూ అరాచక వైసిపిను వదిలి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని వేనిగండ్ల రాము పేర్కొన్నారు. మంచి కమిట్ మెంట్ ఉన్న రంగా లాంటి మంచి వ్యక్తులు, రాక్షసుడును వదిలి తమతో కలిసి నడవడం సంతోషకరమన్నారు. గుడివాడ నియోజకవర్గంలో రంగా సేవలను ఉపయోగించుకుంటామని తెలిపారు. కొడాలి నాని మోసానికి ఎందరో రాజకీయంగా, వ్యక్తిగతంగా నష్టపోయారని అన్నారు. గుడివాడ అభివృద్ధి కోసం, కుల మత వర్గా పార్టీలకు అతీతంగా అనేకమంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తనకు మద్దతు తెలుపుతూ, టిడిపిలో చేరుతుండడం శుభపరిణామం అన్నారు. భగవంతుని దీవెనలు, ప్రజల ఆశీస్సులతో అహంకారిని రాజకీయాల్లో నుండి తరిమి కొడతాను.తనను నమ్మి ఆదరించి, అభిమానిస్తున్న గుడివాడ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునేలా పనిచేస్తాను అని తెలియజేసారు.

# దిగిపోయే ముందు అయిన ని అరాచకాలు
## అపు -లేదంటే చరిత్ర హీనుడుగా మిగిలిపోతావు

● ఎమ్మెల్యే నానికు టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము మాస్ వార్నింగ్

**గుడివాడ,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** ఎమ్మెల్యే కొడాలి నాని అనుచరుల చేతిలో దాడికి గురైన గుడ్లవల్లెరు మండలం కురాడ గ్రామస్తులను పరామర్శించారు. ఐదేళ్లగా కనిపించకపోవడంతో -ఎన్నికల ప్రచారానికి వచ్చినప్పుడు ప్రజలు తమ సమస్యల గురించి అడుగుతుంటే- రెచ్చ కొడుతున్నారని మాట్లాడతావా- రాజకీయాల్లో రోజురోజుకీ దిగజారి పోతున్నాడు. దాడికి గురైన గ్రామస్తులు శాయన శ్రీకాంత్, విరంకి, బాలకృష్ణ, రాజులపాటి కన్నా లు మాట్లాడుతూ త్రాగునీరు రావడం లేదు,రోడ్లు లేవు,లైట్లు లేవు అంటూ తమ సమస్యలపై మాట్లాడం. కష్టాలు చెప్పుకుంటున్న తమపై ఎమ్మెల్యే నాని అనుచరుడు పాలేటి చంటి దుర్భాషలాడుతూ తమను కించపరిచేలా వ్యాఖ్యలు చేశారన్నారు. ఇదేమిటని ప్రశ్నించిన గ్రామస్తులతో, ఏం పీక్కుంటారో పీక్కోండి అంటూ నిచంగా మాట్లాడారు. తాము మాట్లాడుతుండగానే మరో వైసీపీ నాయకుడు సాయనా దుర్గాప్రసాద్ ఆదేశాలతో గుడివాడ నుండి వచ్చిన కొందరు యువకులు తమపై దాడి చేశారు. గ్రామ సమస్యలను అడిగిన యువతపై దాడి చెయ్యడం దారుణమని వెనిగండ్ల రాము ఖండించారు. ఓట్లు అడగటానికి గుండాలను వెంట వేసుకొచ్చి, ప్రశ్నించిన ప్రజలపై దాడులా.. పిచ్చి, పిచ్చి డ్రామాలు వేస్తే సహించేది లేదు. తమ సమస్యలను అడగటం ప్రజల హక్కు, ప్రచారానికి వెళ్లి దాడులు చేస్తూ ఏం సందేశం ఇస్తున్నారు. గ్రామ గ్రామాన తమ సమస్యలపై కొడాలి



నానిను ప్రజలు నిలదీస్తున్నారు. తమ సమస్యల గురించి ప్రజలు అడుగుతుంటే, టిడిపి వాళ్లు మమ్మల్ని రెచ్చగొడుతున్నారంటు కొడాలి నాని మాట్లాడం సిగ్గుచేటు. మాకు రచ్చ కొట్టాల్సినంత కర్మ పట్టలేదు, నాపై గుడివాడ ప్రజలు నమ్మకంతో ఉన్నారు, నా నమ్మకమే నాకు కొండంత కూరాడ గ్రామస్తులతో పాటు, నియోజకవర్గం లోనీ ఏ వ్యక్తికి అన్యాయం జరిగిన పార్టీలకతీతంగా నేను అండగా ఉంటాను.

# విజయవాడలో 'మమ్మీస్ డే అవుట్'

● త్వరలో మాతృమూర్తులుగా మారబోతున్న తల్లిదండ్రులు తమ ప్రయాణాన్ని వేడుక జరుపుకోవడానికి మరపురాని ఆహ్లాదకరమైన రోజు




**విజయవాడ,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** అంకుర హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ "మమ్మీస్ డే ఔట్" కార్యక్రమాన్ని నిర్వహించింది. ఆహ్లాదకరమైన కార్యకలాపాలతో జంటలు తమ మాతృత్వపు ప్రయాణాన్ని జరుపుకోవాలని ఆశించడం కోసం ఇది రూపొందించబడింది. విజయవాడలోని హోటల్ మెట్రోపాలిటన్‌లో ఈ రోజు ఈ కార్యక్రమం నిర్వహించారు. నిపుణుడైన గైనకాలజిస్ట్‌ల, పీడియాట్రిషియన్‌లతో ఇంటరాక్టివ్ సెషన్‌లలో పాల్గొనడమే కాకుండా ఫోటో బూత్‌లో అద్భుతమైన భంగిమలు , స్టాండ్-అప్ కమెడియన్‌లు, ఆకర్షణీయమైన ర్యాంప్ వాక్‌లు వంటివి ఆ రోజు కార్యకలాపాలలో భాగంగా జరిగాయి. స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకున్న 50 జంటలకు ఈ రోజు అద్భుతమైన డీల్స్ అందించారు. ఆ రిజిస్టర్డ్ జంటలలో ఇద్దరు ప్రత్యేకమైన బర్తింగ్ ప్యాకేజీపై రూ. 10,000 తగ్గింపును పొందే అవకాశం పొందారు. ఈ రోజు నిర్వహించిన లక్కీ డ్రాలో విజేతలకు అద్భుతమైన రివార్డులు అందించబడ్డాయి: మొదటి బహుమతిగా ఉచిత డెలివరీ అనుభవాన్ని ఒక జంటకు అందించబడింది, ప్రత్యేక రోజు నిజమైన అర్థంలో చిరస్మరణీయమైనదిగా మారుతుంది. రెండవ మరియు మూడవ బహుమతులలో గది అప్‌డేట్‌లు- వరుసగా విలాసవంతమైన గదిని సూట్‌కి అప్‌గ్రేడ్ చేయడం మరియు ఒక సాధారణ గదిని అప్‌గ్రేడ్ చేయడం వంటివి ఆసుపత్రిలో బసకు సౌకర్యాన్ని జోడించడం చేస్తాయి. అంకుర హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ మెడికల్ డైరెక్టర్ డా.విజయ్ కుమార్ తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ "నిరీక్షణలో ఉన్న జంటల నుండి అద్భుతమైన స్పందన లభించటం నిజంగా చాలా ఆనందంగా ఉంది. మాతృమూర్తులు తమ అందమైన ప్రయాణం చేస్తున్న వేళ ఏకతాటి పైకి రావటం మరియు వేడుక చేసుకోవటం యొక్క ప్రాముఖ్యతను పునరుద్ఘాటిస్తుంది. ఇది గైనకాలజీ, పీడియాట్రిక్స్‌పై అంకుర హాస్పిటల్ నిరంతరం చేస్తున్న కృషి గురించి కూడా ఎంతో వెల్లడిస్తుందన్నారు.

# అభిమాన జననీరాజనాల మధ్య.. గుడివాడ అసెంబ్లీ
## వైఎస్సార్ సీ.పీ. అభ్యర్థిగా ఎమ్మెల్యే కొడాలి నాని నామినేషన్

● గుడివాడలో నెలకొన్న పండగ వాతావరణం.. ● జన సునామీని తలపించిన గుడివాడ వీధులు.. ● ప్రజానీకం, వైసీపీ శ్రేణులు అభిమాన కెరటం లాగ వెంటరాగ కోలాహలంగా సాగిన కొడాలి నాని నామినేషన్ ర్యాలీ.. ● వృషభరాజాల రథంపై నుండి ప్రజలకు అభివాదాలు చేసిన ఎమ్మెల్యే నాని -నామినేషన్ ర్యాలీ సూపర్ సక్సెస్‌తో వైసీపీ శ్రేణుల్లో కదనోత్సాహం..








**గుడివాడ,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** వేలాదిమంది ప్రజానీకం.. పార్టీ శ్రేణుల ఉత్సాహం.. జననీరాజనాల మధ్య గుడివాడ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే కొడాలి నాని గురువారం నామినేషన్ దాఖలు చేశారు. తొలుత రాజేంద్రనగర్ లోని తన స్వగృహం వద్ద భార్య అనుపమ.. ఎమ్మెల్యే కొడాలి నానికు విజయ తిలకం దిద్ది.. మంగళ హారతులు ఇస్తూ నామినేషన్ ర్యాలీను ప్రారంభించారు. జై కొడాలి నాని.. జై జై కొడాలి నాని నినాదాల మధ్య ఎమ్మెల్యే నామినేషన్ ర్యాలీ ప్రారంభమైంది. గుడివాడ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా ఎమ్మెల్యే కొడాలి నాని నామినేషన్ దాఖలు సందర్భంగా గుడివాడలో పండుగ వాతావరణం కనిపించింది. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీకి నియోజకవర్గం నలుమూలల నుంచీ పెద్ద సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా కదిలి వచ్చారు. భారీగా వైఎస్సార్సీపీ శ్రేణులు.. ప్రజానీకం స్వచ్ఛందంగా తరలి రావడంతో గుడివాడ వీధులు జన సునామీని తలపించాయి. రాజేందర్ నగర్ లోని తన స్వగృహం నుండి బయలుదేరిన ఎమ్మెల్యే కొడాలి నాని నామినేషన్ ర్యాలీ ఏలూరు రోడ్డు.. నెహ్రూ చౌక్ సెంటర్.. మార్కెట్ రోడ్డు.. వాసవీ చౌక్.. ఓల్డ్ మున్సిపల్ కార్యాలయ సెంటర్ మీదుగా సాగిన నామినేషన్ ర్యాలీను చూసిన గుడివాడ ప్రజలు విజయోత్సవాన్ని తలపించిందని చెబుతున్నారు. ర్యాలీ సందర్భంగా డిజె సౌండ్లు, డప్పుశబ్దాలు, బాణాసంచా మోతలతో గుడివాడ పట్టణం మోతెక్కిపోయింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కోయ నృత్యాలు, శక్తి వేషాలు, గరగర నృత్యాలు, కేరళ సాంప్రదాయ వాయిద్యాలు, తీన్మార్ డప్పులు.. విచిత్ర ప్రదర్శనలు ప్రజానీకాన్ని విశేషంగా ఆకట్టుకున్నాయి. ర్యాలీ ఆసాంతం ఎన్టీఆర్ ఫ్యాన్స్.. కాపు యువత.. వెలమ యవత ఉత్సాహంగా బైక్ ర్యాలీ నిర్వహిస్తూ సందడి చేశారు. పార్టీ నాయకులు చింతల భాస్కరరావు.. మట్టా జాన్ విక్టర్.. పెయ్యల ఆదాం.. షేక్ బాజీలతో కలిసి ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల రిటర్నరింగ్ అధికారి గుడివాడ ఆర్డీవో పద్మావతికి ఎమ్మెల్యే కొడాలి నాని నామినేష్ పత్రాలు దాఖలు చేశారు. నామినేషన్ ర్యాలీలో జడ్పీ చైర్మన్ ఉప్పాల హారిక, గుడివాడ, రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు, మండలాల వైసిపి అధ్యక్షులు గొర్ల శ్రీను, మట్టా జాన్‌విక్టర్, పెయ్యల ఆదాం, సాయన రవి, ఎంపీపీలు గద్దె పుష్పరాణి, కొడాలి సురేష్, జడ్పిటిసిలు కందుల దుర్గా కుమారి, గొల్ల రామకృష్ణ, జిల్లా వైసీపీ యూత్ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, సీనియర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, మండలి హనుమంతరావు, పాలేటి చంటి గుడివాడ నియోజకవర్గ పరిధిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.. పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు.. పార్టీ అనుబంధ కమిటీల నాయకులు.. ఎమ్మెల్యే కొడాలి నాని అభిమానులు.. వేలాదిగా వైఎస్ఆర్సిపి శ్రేణులు.. అశేషంగా ప్రజానీకం పాల్గొన్నారు.

# చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలు.. మాడుపగిలే తీర్పు ఖాయం - ఎమ్మెల్యే కొడాలి నాని

● ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు తామంతా కట్టుబడి ఉన్నామని, టీడీపీ నేతలు రెచ్చగొట్టినా సంయమనం పాటిస్తున్నామని చెప్పారు కొడాలి నాని..



**గుడివాడ,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** సీఎం జగన్ ఆధ్వర్యంలో ఎన్నికలకు మేమంతా సిద్ధం అన్నారు. గుడివాడలో మరోసారి వైఎస్సార్సీపీ జెండా ఎగురవేస్తామని, టీడీపీకి చెందిన వ్యక్తులు, చంద్రబాబు మనుషులు.. కోడిగుడ్డుపై ఈకలు పీకే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు మేం కట్టుబడి ఉన్నామన్నారు. టీడీపీ రెచ్చగొట్టినా మేం సంయమనం పాటిస్తున్నామని, చంద్రబాబు చెప్పేవి ఏదీ చేయడు.. బాబొస్తే జాబొస్తుందన్నాడు ఎవడికిచ్చాడు జాబు.. ? అలాగే నిరుద్యోగులకు ఉద్యోగ భృతి అన్నాడు ఎవరికిచ్చాడు.. ? 2014లో మోసం చేశాడు. మళ్లీ మోసం చేయడానికే చంద్రబాబు వస్తున్నాడన్నారు. చంద్రబాబుకు అల్జీమర్స్.. తాను మర్చిపోయాడు కాబట్టి.. ప్రజలు కూడా మర్చిపోయారనుకుంటున్నాడు. చంద్రబాబుకి ఇవే చివరి ఎన్నికలని ఎద్దేవా చేశారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబుకు మాడు పగిలే తీర్పు ఇవ్వబోతున్నారు. టీడీపీ వెనక ఉన్న వాళ్లకు సామాజికవర్గం నేతలు మదబలం, ధనబలం, కులపిచ్చితి విర్రవీగుతున్నారంటూ టీడీపీని గెలిపించడానికి ఓటర్లకు డబ్బులు పడేయాలనుకుంటున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటును కొని గెలవగలరా? ప్రశ్నించారు. పరాయిదేశంలో ఉంటూ హాయిగా డబ్బు సంపాదిస్తూ ఇక్కడున్న ఓటర్లను వెధవలంటూ కించపరుస్తున్నారు.. ఇక్కడి ప్రజలు కాదు.. ఓటర్లను దూషిస్తున్న మీరు వెధవల్ను పచ్చ కామెర్లు వచ్చినోడికి లోకమంతా పచ్చగానే కనిపిస్తుందన్నారు. చంద్రబాబు, ఆయన మద్దతుదారులకు కుక్కకాటుకి చెప్పుదెబ్బ తప్పదు. ఎవరికి ఓటేయాలో ప్రజలకు తెలియదా అని ప్రశ్నించారు.

# నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన నరీందర్ సింగ్ బాలి









**మైలవరం,ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు నరీందర్ సింగ్ బాలి గురువారం మూడు నియోజక వర్గాలలో పర్యటించి ఆర్వో కార్యాలయాల్లో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. అదే విధంగా నియోజకవర్గాల పరిధిలో స్వేచ్ఛాయుతంగా, ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఎన్నికల నిర్వహణకు చేసిన ఏర్పాట్లను కూడా ఆయన పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్‌లకు సంబంధించి చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. మైలవరం లకిరెడ్డి లక్ష్మీ రెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లోని ఈవీఎం, వీవీప్యాట్ స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించారు. నందిగామలోని కేవీర్‌కాలేజీ, జగ్గయ్యపేట జిల్లా పరిషత్ హైస్కూల్ లోని స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించారు.

# ఏపీ డీజీపీని బదిలీచేయండి

● ఎన్నికల సంఘానికి బీజేపీ ఫిర్యాదు



**అమరావతి, ఏప్రిల్ 25 (వార్తాప్రభ) :** ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డిని బదిలీ చేయాలంటూ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయంలో బీజేపీ నేతలు మరోమారు ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో కొందరు ఐఏఎస్, ఐపీఎస్‌లు పొలిటికల్ సర్వీసు అధికారులుగా మారిపోయారని బీజేపీ సీనియర్ నేత భానుప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ పార్టీల నేతలపై దాడులు జరుగుతున్నా, శాంతిభద్రతల్లో వైఫల్యం ఉన్నా డీజీపీ పట్టించుకోవటం లేదన్నారు. డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డిని తప్పించాలని ఇప్పటికే రెండు సార్లు ఈసీకి ఫిర్యాదు చేశామన్నారు. పోస్టల్ బ్యాలెట్‌ల జారీలో ఎన్నికల అధికారులు నిబంధనలు పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు, అత్యవసర సర్వీసుల్లో ఉన్న 10లక్షల మందికి పోస్టల్ ఓట్లు ఉన్నా కొందరు అధికారులు ఉద్దేశపూర్వకంగా ఈ సదుపాయాన్ని వినియోగించుకోనివ్వకుండా చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై విచారణ చేపట్టి పోస్టల్ బ్యాలెట్ల నమోదుకు సమయం పెంచాలని విజ్ఞప్తి చేశారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188